
ఆంధ్రజ్యోతి



నంద్యాల
జిల్లా వార్తలు 5
బుధవారం 3 సెప్టెంబరు 2025

పీజీ ఫలితాలు విడుదల

కర్నూలు అర్బన్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీలో పీజీ 2, 4 సెమిస్టర్ల పరీక్షల ఫలితాలను ఉపకులపతి పీఎస్ షావలి ఖాన్ విడుదల చేశారు. మంగళవారం తన చాంబర్లో రిజిస్ట్రార్ లోక్‌నాథ్‌తో కలిసి మాట్లాడుతూ ఫలితాలను వెబ్‌సైట్ లో ఉంచుతున్నట్లు తెలిపారు. ఏప్రిల్‌లో ఎంఏ ఉర్దూ, ఇంగ్లీష్, ఎకనామిక్స్, ఎంఎస్సీ కంప్యూటర్ సైన్సు, ఎంఎస్సీ కెమిస్ట్రీ, ఎంబీఏ, ఎంసీఏ పరీక్షల ఫలితాలను వెల్లడించారు.

సర్టిఫికెట్ల పరిశీలన

● 70 మంది అభ్యర్థులకు కాల్ లెటర్స్ జారీ


డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న విద్యాశాఖ అధికారులు

కర్నూలు ఎడ్యుకేషన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): డీఎస్సీకి సంబంధించిన రెండో విడత సర్టిఫికెట్ల పరిశీలన మంగళవారం రాయలసీమ విశ్వవిద్యాలయంలోని లైబ్రరీ బిల్డింగ్‌లో చేపట్టారు. మొదటి విడత సర్టిఫికెట్ల పరిశీలనలో తిరస్కరణకు గురైన వారి స్థానంలో కొత్త ఉపాధ్యాయ అభ్యర్థులు, గతంలో వివిధ కారణాలతో కాల్ లెటర్స్ రాకుండా మిగిలిన పోస్టులకు గానూ 70 కాల్ లెటర్స్ జారీ అయ్యాయి. ఇందులో లోకల్ అభ్యర్థులు 46 మంది కాగా, నాన్ లోకల్ కేటగిరిలో ఎంపికైన 24మంది అభ్యర్థులు ఉన్నారు. ఉపాధ్యాయ సర్టిఫికెట్ల పరిశీలన బుధవారం వరకు కొనసాగుతుంది. ఇందుకోసం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రెండు బృందాలను ఏర్పాటు చేశారు. డీఈవో శామ్యూల్ పాల్ ఆధ్వర్యంలో కార్యాలయ ఏడీ నాగభూషణం, సూపరింటెండెంట్లు, మండల విద్యాశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నకిలీ వైకల్య నిర్ధారణ సర్టిఫికెట్లు

మెగా డీఎస్సీ మొదటి విడత సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేసుకుని మెడికల్ బోర్డుకు హాజరైన వినికిడి లోపం, అంధత్వ నకిలీ ధ్రువపత్రాలు బయటపడినట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఇందులో ఐదుగురు వినికిడి లోపం, అంధత్వ అభ్యర్థులు బోగస్ సర్టిఫికెట్లను సమర్పించినట్లు మెడికల్ బోర్డు జిల్లా విద్యాశాఖ అధికారులకు నివేదికలు పంపినట్లు తెలిసింది.

రైతులకు వరం కపాస్ కిసాన్ యాప్



● పత్తి కొనుగోలు చేసేందుకు సీసీఐ చొరవ
● క్వింటానికి రూ.8,110లు మద్దతు ధర
● దళారుల నుంచి విముక్తి కల్పించడానికి చర్యలు

రాష్ట్రంలోనే పత్తి పంట సాగులో మొదటి స్థానంలో ఉన్న ఉమ్మడి కర్నూలు జిల్లా రైతులకు పత్తి కొనుగోలులో ఈ సంవత్సరం అత్యధికంగా ప్రయోజనాన్ని కల్పించేందుకు సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) సంస్థ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. క్వింటానికి రూ.8,110లు మద్దతు ధర రైతులకు అందనుంది. పత్తి రైతుల కోసం కపాస్ కిసాన్ యాప్‌ను కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. ఈ యాప్‌తో రైతులకు దళారుల నుంచి విముక్తి కలుగుతుంది. కనీస మద్దతు ధర పొందాలంటే ఈ యాప్‌లో రిజిస్టర్ అయిన రైతులు పత్తి విక్రయ సమయంలో స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఏరోజు సీసీఐ కేంద్రంలో ఆ రైతులు విక్రయించాలో వివరాలు తెలుపుతూ సీసీఐ అధికారులు, యాప్ ద్వారా సమాచారాన్ని అందిస్తారు. ఇలా చేయడంతో పత్తిని అమ్ముకునేందుకు సీసీఐ కేంద్రాల వద్ద రైతులు రోజుల తరబడి నిరీక్షించాల్సిన బాధ తప్పుతుంది.

కర్నూలు అగ్రికల్చర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కపాస్ (పత్తి) రైతుల కోసం కపాస్ కిసాన్ యాప్‌ను కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. రైతులు కేంద్రం ప్రకటించిన క్వింటానికి రూ.8,110లు అందుకునే అవకాశాన్ని సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ఈసారి కల్పించింది. ఇందులో భాగంగా ప్రతి పత్తి రైతు మద్దతు ధరను అందుకు నేందుకు ఈయాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. పంట పండించే రైతులు తమపేర్లను సెప్టెంబరు 1నుంచి 30వ తేదీ వరకు ఈయాప్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అలా నమోదు చేసుకున్న వారే సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో తమ సరుకును విక్రయించుకునే అవకాశం ఉంటుంది. ఈ నూతన కార్యక్రమంపై రైతుల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని సీసీఐ ఉన్నతాధికారులు మార్కెటింగ్, వ్యవసాయ శాఖల యంత్రాంగాలకు సమాచారాన్ని అందజేశారు.

యాప్ ద్వారా ప్రయోజనం ఇలా

ప్రతి పత్తి రైతు తన వద్దఉన్న పత్తిని నేరుగా సీసీఐ కేంద్రంలోనే అమ్ముకునేందుకు ఈ కపాస్ కిసాన్ యాప్‌ను కచ్చితంగా డౌన్‌లోడు చేసుకోవాలి. ఆ రైతుకు సంబంధించి భూమి రికార్డులు, రెవెన్యూ శాఖ అధికారుల ద్వారా ధ్రువీకరించిన పత్తి పంట రికార్డు, ఆధార్ కార్డు వివరాలు ఈ యాప్‌లో నమోదు చేయాలి. ఫలితంగా ఉమ్మడి జిల్లాలో పత్తి రైతులు పంట విస్తీర్ణం, సాంద్రత వివరాలన్నీ సీసీఐ అధికారులకు నేరుగా అందుతాయి. ఈనెలాఖరుకు రైతులు ఈయాప్‌లో రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుందని సీసీఐ అధికారులు చెబుతున్నారు.

దళారుల నుంచి విముక్తి

గత ఏడాది క్వింటాం పత్తికి సీసీఐ రూ.7,520లు ధర చెల్లించింది. మార్కెటింగ్ శాఖ అధికారుల సహకారంతో దళారులు రైతులకు తక్కువ ధరను చెల్లించి ఆ పత్తిని వారే సీసీఐ కేంద్రాలకు తీసుకెళ్లి మద్దతు ధర పొంది పెద్ద ఎత్తున లాభపడ్డారు. గత సంవత్సరం ఖరీఫ్‌లో సాగైన పత్తికి సంబంధించి దాదాపు రూ.235 కోట్ల దాకా సీసీఐ కొనుగోలు చేసింది. ఇందులో కనీసం 30 శాతానికి మించి రైతుల నుంచి కొనుగోలు చేయలేదు. మిగిలిన 70 శాతం పత్తిని దళారులే సీసీఐకు అమ్మి లాభపడ్డారు. ఈ ఏడాది ఆ పరిస్థితులు తలెత్తకుండా దళారుల ప్రమేయం లేకుండా సీసీఐ సంస్థకు రైతులే నేరుగా పత్తిని అమ్ముకునే విధంగా ఏర్పాట్లను చేపట్టింది. ఈ సంవత్సరం క్వింటం పత్తికి రూ.8,110లు మద్దతు ధరను ప్రకటించింది. గత సంవత్సరం పోలిస్తే క్వింటానికి రూ.500 పెంచింది. కనీస మద్దతు ధర పొందాలంటే ఈ యాప్‌లో రిజిస్టర్ అయిన రైతులు పత్తి విక్రయ సమయంలో స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఏరోజు సీసీఐ కేంద్రంలో ఆ రైతులు విక్రయించాలో వివరాలు తెలుపుతూ సీసీఐ అధికారులు, యాప్ ద్వారా సమాచారాన్ని అందిస్తారు. ఇలా చేయడం వల్ల పత్తిని అమ్ముకునేందుకు సీసీఐ కేంద్రాల వద్ద రైతులు రోజుల తరబడి నిరీక్షించాల్సిన బాధ తప్పుతుంది. స్లాట్ బుక్ చేసుకునే వారికి మాత్రమే ఈ వెసులుబాటు ఉంటుంది.

ప్రతి రైతు యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి



పత్తి రైతులకు సీసీఐ సంస్థ అమలులోకి తెచ్చిన కపాస్ కిసాన్ యాప్ ఒక సువర్ణావకాశం వంటిదే. దళారులను ఆశ్రయించి మోసపోవాల్సిన అవసరం ఉండదు. ఇప్పుడే ప్రతి పత్తి రైతు కపాస్ కిసాన్ యాప్‌ను డౌన్‌లోడు చేసుకుని పంట సాగుకు సంబంధించిన వివరాలు నమోదు చేసుకోవాలి. ఈ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి.

● నారాయణమూర్తి, ఏడీఎం, కర్నూలు



బూటు కాలితో తన్ని బండ బూతులు తిట్టి..!

● ఆటో డ్రైవర్‌పై ఎమ్మిగనూరు సీఐ దాష్టీకం
● వినాయక నిమజ్జనోత్సవంలో అమానవీయ ఘటన


యువకుడిపై చేయి చేసుకుంటున్న సీఐ

ఎమ్మిగనూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఆయన ఓ బాధ్యతగల సర్కిల్ ఇన్‌స్పెక్టర్. ఎవరైనా తప్పు చేస్తే హెచ్చరించాలి.. లేదంటే అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించాలి. కానీ ఎమ్మిగనూరు పట్టణ సీఐ తీరు మాత్రం భిన్నంగా మారింది. ఓ సామాన్య ఆటో డ్రైవర్‌పై బూటు కాలితే పదే పదే తన్ని, పత్రికలో రాయలేని బండబూతులు తిట్టి తన దాష్టీకాన్ని ప్రదర్శించారు. ఈ అమానవీయ ఘటన ఎమ్మిగనూరు పట్టణంలో ఆగస్టు 31వ తేదీన చోటు చేసుకుంది. అయితే ఇందుకు సంబంధించిన వీడియో మంగళవారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. గతనెల 29న పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో నిమజ్జనం పూర్తయింది. కానీ ఎమ్మిగనూరు సోగనూరు రోడ్డులో ఉన్న ఓ వినాయక మండలి సభ్యులు ఐదురోజులకు నిమజ్జనం కార్యక్రమాన్ని 31వ తేదీన నిర్వహించారు. ఇందులో భాగంగా వారు సోగనూరు రోడ్డులో ఏర్పాటు చేసిన వినాయక మండపం నుంచి వినాయక విగ్రహాన్ని ట్రాక్టర్‌లో ఉంచి దాని ముందు ఆటోలో డీజే ఏర్పాటు చేసుకుని ఊరేగింపుగా బయలుదేరారు. ఊరేగింపు ఆకుల కట్టమీదుగా పెద్ద మసీదు వైపు వస్తుండగా సమాచారం అందుకున్న పట్టణ సీఐ శ్రీనివాసులు తన సిబ్బందితో రామస్వామి గుడి దగ్గరకు చేరుకున్నారు. ఒక్కసారిగా ఆయన ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఈ రూట్‌లో ఎలా వస్తారని, ఎవరు పర్మిషన్ ఇచ్చారంటూ రెచ్చిపోయారు. సహనం కోల్పోయిన సీఐ శ్రీనివాసులు ఊరేగింపులో ఉన్న ఓ యువకుడిని కొట్టాడు. అంతటితో ఆగకుండా ఆటోలో కూర్చున్న డ్రైవర్‌పై బూటు కాలుతో పదే పదే తంతూ దాడి చేశాడు. ఈ సంఘటనలను గుర్తుతెలియని వ్యక్తులు వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. అనంతరం వినాయక మండలి సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేస్తు ఊరేగింపును పెద్ద మసీదు ముందు నుంచి కాకుండా షరాఫ్ బజార్ మీదుగా మళ్లించారు. ఇదిలా ఉండగా సీఐ శ్రీనివాసులు వ్యవహరించిన తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏదైనా ఉంటే అరెస్టు చేయడమో, వాహనాలను సీజ్ చేయడమో చేయాలి కానీ.. ఇలా పేద యువకులపై బూటు కాళ్లతో దాడులు చేయడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇక ఈ ఘటనపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

మొండికేశారు..!

● వేరుశనగను కొనుగోలు చేయని వ్యాపారులు
● గ్రేడింగ్‌పై అధికారుల ఆదేశాలు బేఖాతరు
● ఎట్టకేలకు సబ్ కలెక్టర్‌తో చర్చలు
● అయినా కొలిక్కిరాని సమస్య


టెండర్లకు ఉంచిన వేరుశనగ దిగుబడులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



వాహనాన్ని అడ్డుకుంటున్న రైతులు

ఆదోని అగ్రికల్చర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : వేరుశనగ దిగుబడులు గ్రేడింగ్ లేకుండా కొనుగోలు చేస్తామని వ్యాపారులు ఇచ్చిన మాటను 24 గంటల లోపే మాట మార్చారు. టెండర్ వేసి కొనుగోలు చేయకుండా మొండికేశారు. యథావిధిగా రాశులుగా పోసిన వేరుశనగ దిగుబడులకు గ్రేడింగ్ లేకుండా వ్యాపారులు కొనుగోలు చేస్తారని మార్కెట్ యార్డ్ కార్యదర్శి కల్పన ప్రకటించారు. దీంతో రైతులు వ్యయప్రయాసలతో వచ్చి 11 రోజులుగా యార్డులో పడిగాపులు కాసి ఉన్న రైతులతో పాటు మరో ఐదు వేల బస్తాల వేరుశనగ దిగుబడులను మార్కెట్ యార్డుకు విక్రయానికి తీసుకొచ్చారు. రైతులు గ్రేడింగ్ లేకుండా కొనుగోలు చేస్తారని సంతోషపడి రాశులుగా పోసి టెండర్‌కు ఉంచారు.

వ్యాపారులు రాకపోవడం..

మధ్యాహ్నం రెండు గంటలైనా వేరుశనగ వ్యాపారులు రాకపోవడం, మరోవైపు మే ఘాలు కమ్ముకొని వర్షం వస్తుండడంతో రైతులంతా మార్కెట్ కమిటీ పైకి దూసు కొచ్చారు. సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్ దృష్టికి అధికారులు తీసుకెళ్లడంతో వెంటనే ఆయన మార్కెట్ కమిటీకి చేరుకొని వేరుశనగ దిగుబడులను పరిశీలించారు. రెండు ప్లాట్‌ఫాంలపై రైతులు రాశులుగా టెండర్‌కు ఉంచిన వేరుశనగ దిగుబడుల నాణ్యతను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. పొలం నుంచి నేరుగా వేరుశనగను విక్రయానికి తీసుకురావడంతో తేమ తప్ప ఎక్కడా మట్టి, రాళ్లు కనిపించలేదు. దీంతో వ్యాపారుల వ్యవహార తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. వ్యాపారులను పిలిపించాలంటూ కార్యదర్శి కల్పనను ఆదేశించారు. కొనుగోలు చేస్తామని మాట ఇచ్చి రైతులు విక్రయానికి తెచ్చాక కొనుగోలు చేయకపోవడం ఏమిటని, చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారులు వస్తే వారితోపాటు రైతుల దిగుబడులను పరిశీలిస్తానని రోడ్డుపై నిలబడ్డారు. అరగంట పాటు వేరుశనగ వ్యాపారులు రాకుండా కాలయాపన చేశారు. తమ ఆదేశాలను బేఖాతార్ చేస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించడంతో ఒక్కొక్కరుగా సబ్ కలెక్టర్ వద్దకు వచ్చారు.

మిగతా 6వ పేజీలో

కాణిపాక వినాయకుడికి పట్టువస్త్రాల సమర్పణ

నంద్యాల కల్చరల్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): కాణిపాకంలో వెలసిన వరసిద్ధి వినాయకస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీశైలం దేవస్థానం తరఫున మంగళవారం పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రతి సంవత్సరం వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాల సమయంలో శ్రీశైల దేవస్థానం తరఫున పట్టువస్త్రాలను సమరిస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు. గతనెల 27న ప్రారంభమైన కాణిపాక బ్రహ్మోత్సవాలు ఈనెల 16వ తేదీతో ముగియనున్నట్లు తెలిపారు. కాణిపాక ఆలయ కార్యనిర్వహణాధికారి పెంచల కిషోర్, అర్చకులు, వేదపండితులు శ్రీశైల దేవస్థానం అధికారులను సాదరంగా ఆహ్వానించారు. అనంతరం సంప్రదాయ బద్దంగా మేళతాళాలతో స్వయంభు వరసిద్ధి వినాయకస్వామికి శ్రీశైల దేవస్థానం అధికారులు పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం శ్రీశైల దేవస్థానం అధికారులు, అర్చకులను కాణిపాక ఆలయ కార్యనిర్వహణధికారి, అర్చకస్వాములు, వేదపండితులు వేదాశ్వీరచనంతో సత్కరించారు.


పట్టు వస్త్రాలను తీసుకొస్తున్న శ్రీశైల దేవస్థానం అధికారులకు స్వాగతం పలుకుతున్న కాణిపాకం ఆలయ సిబ్బంది

పలుమార్లు డీఎస్సీ నిర్వహించిన ఘనత టీడీపీదే

మంత్రి ఎన్ఎండీ ఫరూక్

నంద్యాల రూరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : పలుమార్లు డీఎస్సీ నిర్వహించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు తన 14 ఏళ్ల పాలనలో తొమ్మిదిసార్లు డీఎస్సీ నిర్వహించి విరివిగా ఉద్యోగాలిచ్చారన్నారు. అనంతరం టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఐటీ, ఏఐ, క్వాంటం వ్యాలీ ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అభ్యర్థులను అభినందిస్తున్న మంత్రి ఫరూక్

రేషన్ మాఫియా దందా

● పత్తికొండలో 133 క్వింటాళ్ల బియ్యం పట్టివేత
● లారీ సీజ్.. బియ్యం గోడౌన్‌కు తరలింపు
● అక్రమార్కులపై చర్యలు ● ఆర్డీవో భరత్‌నాయక్

7

టీకాలు ఆరోగ్యానికి అభయం

6

నేడు కేఆర్ఎంబీ చైర్మన్ డ్యాం సందర్శన

శ్రీశైలం, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి) : శ్రీశైలం డ్యాంను బుధవారం కృష్ణానది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) చైర్మన్ బీపీ పాండే సందర్శించనున్నట్లు తెలిసింది. మంగళవారం రాత్రి తెలంగాణ రాష్ట్రం దోమలపెంట క్రిష్ణవేణి అతిథి గృహంలో బస చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. బుధవారం శ్రీశైలం చేరుకొని మొదట భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకోనున్నట్లు తెలిసింది. అనంతరం జలవనరుల శాఖ అధికారులతో వరద, విద్యుదుత్పత్తి, ప్లంజుపూల్ తదితర అంశాలపై అధికారులతో చర్చించనున్నారు.

జలాశయానికి తగ్గిన వరద

శ్రీశైలం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది. 1,77,823 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. జలాశయానికి వరద నీటి చేరికలు తగ్గడంతో రిజర్వాయర్ ఏడు గేట్లను మూసివేశారు. మంగళవారం సాయంత్రం 6 గంటల సమయానికి 3 గేట్ల నుంచి 79,818 క్యూసెక్కులు సాగర్‌కు పంపిస్తున్నారు. శ్రీశైలం రెండు జలవిద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి అనంతరం జెన్‌కో అధికారులు 66,275 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. డ్యాం నీటిమట్టం సాయంత్రం 6గంటల సమయానికి 881 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 197 టీఎంసీలుగా నమోదైంది. శ్రీశైలం డ్యాం ఇంజనీర్లు గరిష్ఠ స్థాయి నీటి నిల్వలు ఉంచుతూ వరద నీటిని సాగనంపుతున్నారు.


మూడు గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల



టీకాలు ఆరోగ్యానికి అభయం

- వ్యాధి నిరోధక టీకాలతో రోగాలకు కట్టడి
- అందుబాటులోకి వివిధ రకాల టీకాలు
- అవగాహనలేక దూరంగా ఉంటున్న తల్లిదండ్రులు
- బాలల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం

కొలిమిగుండ్ల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కాలానుగుణంగా ప్రభుత్వాలు అందుబాటులోకి తెచ్చిన అధునాతన టీకాలు చిన్నారుల ఆరోగ్యానికి అభయంగా నిలుస్తున్నాయి. పుట్టిన బిడ్డ నుంచి 6, 7 సంవత్సరాల వరకూ ప్రభుత్వం అందించే టీకాలు చిన్నారులు ఎలాంటి రోగాల బారిన పడకుండా కట్టడి చేస్తాయి. గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది తల్లిదండ్రులు నేటికీ టీకాలపై సరైన అవగాహన లేక బాలల భవిష్యత్తును అంధకారంలో పడేస్తున్నారు. పూర్వకాలంలో సరైన టీకాలు అందుబాటులో లేకపోవడంతో, పాటు అవగాహన లేమితో మాతా శిశు మరణాలు అధికంగా జరిగేవి. ప్రస్తుతం ఆపరిస్థితి ఎంతమాత్రం లేదు. గర్భవతుల దగ్గర నుంచి, పుట్టి ఎదుగుతున్న పిల్లల వరకు వివిధ రకాల టీకాలను ప్రభుత్వాలు అందుబాటులోకి తెచ్చాయి. ప్రాణాంతక వ్యాధులు, దీర్ఘకాలిక రోగాల నివారణే లక్ష్యంగా వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకొని, ఎన్నోరకాల రోగ నిరోధక టీకాలను వైద్య శాఖ అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాలో ఉన్న టీకాలపై తల్లి దండ్రులు సరైన అవగాహన చేసుకొని, టీకాలు వేయిస్తే బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన వారవుతారని వైద్యులు సూచిస్తున్నారు.

టీకాల పంపిణీ ఇలా

● శిశువు పుట్టిన 24గంటల్లో టీబీ, జాండీస్ నుంచి రక్షణ కోసం బీసీసీ, పోలియో, నివారణకు ఓపీవీ 0 డోసు, కామెర్ల వ్యాధి నివారణ కోసం హైపటైటీస్ టీకాలు పంపిణీ చేస్తున్నారు. 45రోజుల తర్వాత పోలియో నివారణకు ఓపీవీ-1, ఓపీవీ-2, ఓపీవీ-3, ఐపీవీ ఇస్తారు. 75 రోజులు అయ్యాక కోరింత దగ్గు, మెదడువాపు, ధనుర్వాతం, కంఠ సర్పి, న్యూమోనియా నివారణ కోసం పెంటా-1, 2, 3 డోసులను చిన్నారులకు వేస్తారు. 105 రోజుల తర్వాత కడుపు నొప్పి, మూత్ర విసర్జన, నీళ్ల విరోచనాలు, వాంతులు, బరువు తగ్గిపోవడం తదితర రోగాల నివారణ కోసం ఆర్‌వీవీ-1, ఆర్‌వీవీ-2, ఆర్‌వీవీ-3 టీకాలు చిన్నారులకు అందజేస్తారు.

ప్రతి బుధ, శని వారాల్లో..

ప్రతి బుధ, శని వారాల్లో వైద్య సిబ్బంది రోగ నిరోధక టీకాలను పంపిణీ చేస్తారు. ఆయా పట్టణాలు, మండలాలు, గ్రామాలపరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు, గ్రామ సచివాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో టీకాల పంపిణీ చేపడుతున్నట్లు వైద్య శాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. గర్భిణీలతో పాటు, చిన్నారులకు వివిధ రకాల టీకాలను వేస్తున్నారు.

అంధత్వ నివారణ కోసం..

9-12 నెలల తర్వాత అంధత్వ నివారణ కోసం విటమిన్-ఏ, మెదడువాపు వ్యాధి నివారణ కోసం జేఈ-1, తట్టు, రుబెల్లా వ్యాధి నివారణ కోసం ఎంఆర్-1, దగ్గు, జ్వరం, శ్వాసలో ఇబ్బందులు నివారణ కోసం ఎఫ్ఐపీవీ-3, అంధత్వ నివారణకు విటమిన్-ఏ2 పంపిణీ చేస్తున్నారు.

ధనుర్వాతం నివారణ కోసం..

5-6 సంవత్సరాల తర్వాత కోరింత దగ్గు, కంఠ సర్పి, ధనుర్వాతం నివారణ కోసం డీపీటీ-2 టీకాలు ప్రభుత్వ వైద్య శాలల్లో పూర్తి ఉచితంగా అందజేస్తున్నారు.



కొలిమిగుండ్ల ప్రభుత్వ వైద్యశాల

టీకాలు ప్రతి ఆస్పత్రిలో అందుబాటులో..



పుట్టిన బిడ్డ దగ్గర నుంచి 16ఏళ్ల బాల, బాలికల వరకు సుమారు 12రకాల టీకాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వేస్తాం. చిన్నారులతో పాటు, గర్భిణులు, బాలింతలు ఈ టీకాలను తప్పనిసరిగా ఉపయోగించుకోవాలి. ప్రభుత్వం అందిస్తున్న ఈరోగ నిరోధక టీకా మందులు ప్రతి ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ అందుబాటులో ఉన్నాయి.

-డా.హరిచరణ్‌రెడ్డి, ప్రభుత్వ వైద్యుడు

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మహమ్మద్‌వలి సత్తా



కలెక్టర్‌తో ప్రశంసా పత్రం అందుకుంటున్న మహమ్మద్ వలి

ఎమ్మిగనూరు, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): జార్ఖండ్ రాష్ట్రంలోని జంషడ్పూర్‌లో జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఎమ్మిగనూరు విద్యార్థి మహమ్మద్ వలి సత్తాచాటి ద్వితీయ స్థానంలో నిలిచారు. పట్టణంలోని ఎస్ఎస్ఎస్ జడ్పీహెచ్ ఎస్‌లో 10వ తరగతి చదువుతున్న అతడు జిల్లా, రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీల్లో పాల్గొని జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల జంషడ్పూర్‌లో జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ 72కిలోల పోటీలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. కలెక్టర్ రంజిత్‌బాషా విద్యార్థి మహమ్మద్‌వలిని ప్రశంసాపత్రం ఇచ్చి అభినందించారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటుచేసి కార్యక్రమంలో విజయానికి కారుకులైన పీఈటీలు వెంకటేష్, సృజనను, విద్యార్థి మహ మ్మద్‌వలిని టీడీపీ నాయకులు డాక్టర్ మల్లెల ఆల్‌ఫ్రెడ్‌రాజు, హెచ్ఎం శోభారాణి, మహబూబ్ బాషా, ఉపాధ్యాయులు తిమ్మప్ప, కరెకృష్ణ, భీమేష్, లోకేశ్, మాదన్న, సత్యనారాయణ, పాఠశాల సిబ్బంది అభినందించారు.

నృత్య ప్రదర్శనతో పుణ్యక్షేత్రాలకు...

- దిగువ అహోబిలం నుంచి ఎగువ అహోబిలం వరకు నాట్య ప్రదర్శన



నాట్యం చేస్తూ ఎగువ అహోబిలం వద్దకు చేరుకున్న భవ్య హసిని

ఆళ్లగడ్డ, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో నెల్లూరుకు చెందిన భవ్య హసిని అనే భరతనాట్య కళాకారిణి మంగళవారం దిగువ అహోబిలం నుంచి ఎగువ అహోబిలం వరకు నాట్య ప్రదర్శన చేస్తూ వెళ్లింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెల్లూరులో తాను పదో తరగతి చదువుతున్నానని చెప్పారు. మహా సంకల్పం పేరిట పలు పుణ్యక్షేత్రాలను దర్శించి భరత నాట్య ప్రదర్శనలు చేస్తున్నట్లు చెప్పారు. ఇటీవల అరుణాచలం క్షేత్రంలో 14కిలో మీటర్ల మేర నృత్య ప్రదర్శన చేశారన్నారు. మాలకొండ, విజయవాడ, ఇంద్రకీలాద్రి పైన కూడా భరతనాట్యం చేసి దర్శించుకున్నానని పేర్కొన్నారు. దిగువ అహోబిలం నుంచి ఎగువ అహోబిలం వరకు 8 కిలోమీటర్లు భారత నాట్యం చేస్తూ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకున్నట్లు తెలిపారు.

జీజీహెచ్‌లో ఓపీ కోసం బారులు



ఓపీ కోసం క్యూలో ఉన్న రోగులు

నంద్యాల హాస్పిటల్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): నంద్యాల సర్వజన ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం రోగులు ఓపీ కోసం బారులు తీరారు. ఓపీడీ విభాగంలో రక్త పరీక్ష కోసం రోగుల మధ్య తోపులాట జరిగింది. సెక్యూరిటీ సిబ్బంది ఎంత నివారించినా ఫలితం లేకపోయింది. వందల సంఖ్యలో రక్తపరీక్ష కోసం రావడంతో గంటల సమయం పట్టింది. 1500 మందికి పైగా ఓపీ కోసం రాగా.. 500 మందికి పైగా రక్త పరీక్షలు చేయించుకున్నట్లు సమాచారం.

మూడు రోజుల్లో 4,817 క్వింటాళ్ల ఉల్లి కొనుగోలు

- మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయసునీత



మాట్లాడుతున్న మార్కెటింగ్ శాఖ కమిషనర్ విజయసునీత

కర్నూలు అగ్రికల్చర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మార్కెట్ యార్డులో మూడు రోజుల్లో 4,817 క్వింటాళ్ల ఉల్లిని కొనుగోలు చేసినట్లు మార్కెటింగ్‌శాఖ కమిషనర్ విజయసునీత తెలిపారు. కర్నూలు మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఉల్లి కొనుగోలు ప్రక్రియను మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పెట్టుబడి, పంట దిగుబడి తదితర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటిదాకా క్వింటానికి కేవలం రూ.500, రూ.600 మాత్రమే దక్కిందని, అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు తమ నష్టాలను తెలుసుకొని మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటానికి రూ.1,200 మద్దతు ధర ఇస్తుండడంతో సంతోషంగా ఉందని రైతులు అన్నారు. మార్కెటింగ్ కమిషనర్ మాట్లాడుతూ ఆగస్టులో కురిసిన వర్షాల వల్ల నష్టపోతున్న రైతులకు తక్షణ సాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం క్వింటానికి రూ.1,200 మద్దతు ధర ప్రకటించి ఉల్లి కొనుగోలు చర్యలు చేపట్టిందని తెలిపారు. కర్నూలు మార్కెట్ యార్డులో ఆదివారం 212 క్వింటాళ్లు, సోమవారం 1,525, మంగళవారం 3,080 క్వింటాళ్లు మూడు రోజుల్లో మొత్తం 4,817 క్వింటాళ్ల ఉల్లిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు, డీడీ లావణ్య, ఏడీఎం నారాయణమూర్తి, కర్నూలు మార్కెట్ యార్డు సెక్రటరీ జయలక్ష్మి, చైర్మన్ గోల్కొండ అబ్మిత్‌బీ, వైస్ చైర్మన్ శేషగిరిశెట్టి, అసిస్టెంట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు కేశవరెడ్డి, నాగేష్, శివన్న తదితరులు పాల్గొన్నారు.

వీడని జడి వాన

- ఆగస్టులో రెట్టింపు వర్షం
- పైర్లన్నీ నీటిలోనే
- పొంచి ఉన్న ముప్పు
- పత్తి, మొక్కజొన్న, మిర్చి పంటకు తెగుళ్లు



కోడుమూరు ప్రాంతంలో వర్షపు నీటిలోనే పత్తి పంట

కర్నూలు అగ్రికల్చర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా పది రోజులుగా జడి వాన కురుస్తోంది. ప్రస్తుత ఖరీఫ్‌లో రైతులు సాగుచేసిన పంటలకు కురుస్తున్న వర్షాలు ముప్పుగా మారాయి. వేరుశనగ పంటతో పాటు రాష్ట్రంలోనే సాగులో మొదటి స్థానంలో ఉన్న పత్తి పంట మరో నెల రోజుల్లో రైతుల చేతికందనుంది. ఉల్లి పంటను రైతులు పొలాల్లోనే కోత కోయకుండా వదిలేశారు. ఎప్పుడెప్పుడు వర్షం తెరిపిస్తుందా అని ఎదురు చూస్తున్నారు. కర్నూలు జిల్లాలో ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం 4,22,540 హెక్టార్లు కాగా, ఇప్పటికే రూ.3,45,094 హెక్టార్లలో పంటలు సాగయ్యాయి. పత్తి అంచనాకు మించి రూ.2,19,286హెక్టార్లలో సాగైంది. వేరుశనగ 28,353 హెక్టార్లలో, ఆముదం 9,185 హెక్టార్లలో, ఉల్లి 10,018 హెక్టార్లు, మిర్చి 14,369 హెక్టార్లు, టమోటా 1,451 హెక్టార్లు, పొగాకు 575 హెక్టార్లు, ఆముదం 8,675 హెక్టార్లు, కంది 34,401 హెక్టార్లు, కొర్ర 4,502 హెక్టార్లు, మొక్కజొన్న 3,607 హెక్టార్లు, సద్ద 4,844 హెక్టార్లు, జొన్న 30 హెక్టార్లు, వరి 1,658 హెక్టార్లలో సాగైంది. వర్షం ఏ మాత్రం తెరపి ఇవ్వకుండా రోజూ కురుస్తుండటంతో రైతులు చేతికొచ్చిన పంట ఎక్కడ నీటి పాలవుతుందోనని ఆందోళన చెందుతున్నారు.

సాధారణం కంటే 205.8 మి.మీ. వర్షపాతం నమోదు

ఖరీఫ్ జూన్‌లోనే మొదలైనా మే నెలలోనే ముందస్తు వర్షాలు కురిశాయి. సాధారణ సాగు విస్తీర్ణం 4లక్షల హెక్టార్లలో 20 శాతం పంటలు రైతులు ఖరీఫ్ ముందే సాగు చేశారు. ఆగస్టులో సాధారణ వర్షపాతం 112.5 మి.మీ కాగా, ఆగస్టు నెలాఖరుకు సాధారణం కంటే 205.8 మి.మీ వర్షపాతం నమోదైంది. జూన్‌లో 77.7 మి.మీ సాధారణ వర్షానికి గానూ 74.3 మి.మీ , జూలై నెలలో 90.7 మి.మీ, కురవాల్సి ఉండగా కేవలం 76.2 మి.మీ వర్షపాతం నమోదైంది.

పంటలన్నీ దెబ్బతింటున్నాయి

ఆగస్టులో ఒక్కరోజు కూడా తెరిపి ఇవ్వకుండా వర్షాలు పడుతుండటంతో పక్వానికి వచ్చిన పంటలన్నీ తీవ్రంగా దెబ్బతింటున్నాయి. కనీసం పొలాల్లో నిల్వఉన్న నీటిని బయటకు పంపేందుకు రైతులకు అవకాశం లేకుండాపోతోంది. దీంతో పత్తి పైర్లకు పచ్చ పురుగు, గులాబీ పురుగులు వ్యాపించాయి. మొక్కజొన్నకు కత్తెర పురుగు సోకింది. వేరుశనగకు కాండం తొలుచు పురుగు, టమోటా, మిర్చి, ఉల్లి, తదితర పంటలకు భారీగా తెగుళ్లు సోకాయి. ఈ తెగుళ్లు, పురుగులను నిరోధించేందుకు రైతులు ఎకరాకు ఇప్పటికే రూ.5వేల వరకు ఖర్చుచేశారు. వానదేవుడు కరుణించి కొంత తెరిపిస్తే గట్టెకుతామని, లేకపోతే నిండా మునిగిపోతామని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

మొండికేశారు..!

5వ పేజీ తరువాయి

ప్లాట్‌ఫాంపై ఉన్న వేరుశనగ దిగుబడులను వారితో పాటు పరిశీలించారు. కొనుగోలు చేస్తామని ఒప్పుకొని రైతులని ఇబ్బంది పెట్టడం మంచిది కాదన్నారు. మార్కెట్‌యార్డ్ కార్యాలయంలో వ్యాపారులు కమీషన్ ఏజెంట్లతో వేర్వేరుగా సమావేశమయ్యారు. ప్రస్తుతం వచ్చిన దిగుబడులను కొనుగోలు చేయాలని వ్యాపారులపై ఒత్తిడి తెచ్చారు. గ్రేడింగ్ ఉంటేనే తాము వేరుశనగ కొనుగోలు చేస్తామని, లేకపోతే కొనుగోలు చేయలేమంటూ బయటికి వచ్చేశారు. దీంతో సమస్య కొలిక్కి రాలేదు. సబ్‌కలెక్టర్ బయటికి రావడంతో రైతులంతా చుట్టుముట్టి వేరుశనగ కొనుగోలుచేసి గ్రామాలకు పంపా లంటూ వేడుకున్నారు. రైతులకు న్యాయం చేస్తామని వ్యాపారులతో చర్చలు జరుపుతున్నామంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారు.

మార్కెటింగ్ చట్టాన్ని ఉల్లంఘించి..

వ్యాపారులు మార్కెటింగ్ శాఖ చట్టాన్ని ఉల్లంఘించి రైతులకు నష్టం చేకూర్చే గ్రేడింగ్ విధానం కొనసాగిస్తున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడమే ప్రధాన కారణమైంది. సీజన్ ఆరంభం కావడం మరోవైపు వర్షాలు పడుతుండడంతో రైతులు అమ్మకోవడానికి అవస్థలు పడుతున్నారు. 11 రోజులుగా మార్కెట్ కమిటీలో వేరు శనగ దిగుబడులను కొనుగోలు చేయకపోవడం పట్ల రైతులు ఆవేదన చెందుతున్నారు. కర్నూలు, ఎమ్మిగనూరు, మార్కెట్‌కు రైతులు విక్రయానికి తరలించకపోతున్నారు. మరోవైపు కొందరు మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు దృష్టికి తీసుకెళ్తే వ్యాపారులతో, హమాలీలతో మాట్లాడి సమస్య సత్వరమే పరిష్కారం అవుతుందంటూ కొందరు బాహాటంగా చర్చించుకుంటున్నారు. లైసెన్సు రద్దుకు నోటీసులు ఇస్తున్నామని మార్కెట్ యార్డ్ కార్యదర్శి కల్పన తెలిపారు. ప్రస్తుతం మార్కెట్ లో ఉన్న వేరుశనగ ఎమ్మిగనూరు, కర్నూలు వ్యాపారులతో కొనుగోలు చేసేందుకు వారితో మాట్లాడుతున్నట్లు తెలిపారు.



వ్యాపారుల కోసం రోడ్డుపైనే నిలబడి వేచి చూస్తున్న సబ్ కలెక్టర్

నష్టానికి కొనుగోలు చేయలేం

వేరుశనగ పాసింగ్ చేయకుండా తమకు నష్టం చేకూర్చేలా కొనుగోలు చేయలేమని వేరుశనగ వ్యాపారులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. మంగళవారం వేరుశనగ వ్యాపారులు సమావేశం నిర్వహించారు. రైతులు మార్కెట్ కమిటీకి మట్టి, రాళ్లతోపాటు చెత్తాచెదారంతో తీసుకొస్తున్నారని, దీనివల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు శరణప్ప, నిజాముద్దీన్ నాగరాజు, మల్లికార్జున, అస్లాం నర్సిరెడ్డి, సురేంద్రబాబు పాల్గొన్నారు.

వ్యాపారులకు షోకాజ్ నోటీసులు

మార్కెట్ కమిటీ చట్టాన్ని ఉల్లంఘించి రైతులకు నష్టం చేకూర్చే విధంగా వ్యవహరిస్తున్న వేరుశనగ వ్యాపారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు మార్కెట్ యార్డ్ కార్యదర్శి కల్పన తెలిపారు. సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్ వ్యాపారులతో చర్చలు జరిపిన వారు పాసింగ్ కొనసాగిస్తేనే వేరుశనగ కొనుగోలు చేస్తామని చెప్పారన్నారు. నిబంధనల మేరకు వేరుశనగ వ్యాపారులు తమతో లైసెన్స్ పొంది నిబంధనలు ఉల్లంఘించి వ్యవహరిస్తున్నారన్నారు.

రేపు గణేశ్ విగ్రహాల సామూహిక నిమజ్జనం

- నిమజ్జనోత్సవం శాంతియుత వాతావరణంలో నిర్వహించాలి
- గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి ప్రతినిధులు



మాట్లాడుతున్న గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి జిల్లా కార్యదర్శి రంగస్వామి

కర్నూలు కల్చరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని గణేశ్ నవరాత్రి ఉత్సవ మంటపాల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలకు గురువారం సామూహికంగా నిమజ్జనం చేస్తారని, ఉత్సవాన్ని శాంతియుత వాతావరణంలో జరిగేలా మంటపాల ప్రతినిధులు అధికారులకు, ఉత్సవ కమిటీల నిర్వాహకులకు సహకరించాలని గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి ప్రతినిధులు సూచించారు. మంగళవారం నగరంలోని కేసీ కెనాల్ వినాయక ఘాట్‌లోగల గణేశ్ మందిరం సమావేశహాలులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సమితి జిల్లా సంఘటన కార్యదర్శి డాక్టర్ ఎం.నాగఫణిశాస్త్రి, జిల్లా, నగర అధ్యక్షుడు వేణుగోపాల్, ఎస్.రంగ స్వామి, జిల్లా, నగర ప్రధాన కార్యదర్శులు గోరంట్ల రమణ, సీవీ గిరిరాజ వర్మ, ఇతర ప్రతినిధులు మాళిగి భానుప్రకాశ్, అక్కెం విశ్వనాథ్, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేశ్ నవరాత్రి ఉత్స వాలు ఉమ్మడి జిల్లాలో ఘనంగా ప్రారంభమయ్యాయని, జిల్లాలో ప్రభుత్వ అధికారులు, కమిటీ నిర్వాహకుల సహకారంతో గణేశ్ నిమజ్జనోత్స వాలు మూడు, ఐదు రోజుల్లో నంద్యాల, ఆదోని పట్టణంతోపాటు వివిధ ప్రాంతాల్లో జరిగాయన్నారు. కర్నూలు నగరంలో ఈనెల 4న ఉదయం 9 గంటలకు పాతనగరంలోని శ్రీరాంబొట్ల దేవాలయం వద్ద 9 గంటలకు మొదటి ఊరేగింపు ప్రారంభమవుతుందన్నారు. ఈ ఊరేగింపునకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, భాగ్యనగర్ గణేశ్ మహోత్సవ సమితి అధ్యక్షుడు జి. రాఘవరెడ్డి, నగర మేయర్ బీవై రామయ్య, కలెక్టర్ పి. రంజిత్ బాషా, ఎస్పీ విక్రాంత్ పాటిల్, జేసీ డాక్టర్ బి.నవ్య హాజరవుతారని ఆయన వివరించారు. మధ్యాహ్నం 2 గంటలకు వినాయ ఘాట్ వద్ద మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్ జ్యోతి ప్రజ్వలన, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ధ్వజారోహణం, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి భరతమాత చిత్రపటానికి పూజ చేసి నిమజ్జనోత్సవాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పాణ్యం, కోడుమూరు ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి, నగర పాలక కమిషనర్ పి.విశ్వనాథ, వీహెచ్‌పీ నాయకులు నందిరెడ్డి సాయిరెడ్డి, టీసీ మద్దిలేటి పాల్గొంటారని తెలిపారు. సంప్రదాయ పద్ధతిలో మేళతాళాలు, భజనలు చేస్తూ ఊరేగింపులో పాల్గొనాలని, మత్తుపా నీయాలు సేవించరాదని సూచించారు. నిమజ్జనోత్సవ వేడుకల్లో భాగంగా కేసీ కెనాల్ వినాయక ఘాట్‌పై రాత్రి 7 గంటలకు డాక్టర్ ఎం. నాగఫణి శాస్త్రి బృందం ఆధ్వర్యంలో 'గంగాహారతి' కార్యక్రమం ఉంటుందని తెలిపారు.



లక్ష్మీనగర్‌లో కొలువైన వినాయకుడు



డాక్టర్స్ కాలనీలో..

భక్తిశ్రద్ధలతో గణేశ్ ఉత్సవాలు

కర్నూలు కల్చరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): నగరంలో గణేశ్ ఉత్సవాలు మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో నెలకొల్పిన గణేశ్ మంటపాల వద్ద ఉదయం, సాయంత్రం వేళల్లో భక్తులు విచ్చేసి తొలి పూజల ఇలవేల్పునకు ప్రత్యేక పూజలు, అర్చనలు, విశేష హారతులు, గణేశ పంచాక్షరీ స్తోత్రాలు, అష్టోత్తర నామ పారాయణలు చేస్తున్నారు. గణేశ్ మంటపాల వద్ద సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీత కచేరీలు, చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. లక్ష్మీనగర్, అరోరానగర్, అశోక్‌నగర్, కొత్తపేట, ఎన్‌ఆర్‌పేట, ఓల్డ్ బస్టాండ్ తదితర ప్రాంతాల్లో వివిధ రూపాల్లో ఆసీనులైన విఘ్నేశ్వరులు విశేషంగా ఆకట్టుకున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో ఏడో రోజున మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు, సాయంత్రం అల్పాహారం పంపిణీ చేశారు.



మహాలక్ష్మీ నగర్‌లో..



అరోరానగర్ వీక్షాపులో..

దైవ దర్శనానికి వెళ్తూ..

• అదుపుతప్పి ఆటో బోల్తా
• ఒకరి మృతి • మరో ఇద్దరికి గాయాలు

మద్దికెర, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): దైవ దర్శనానికి వెళుతూ ప్రమాదవశాత్తూ మంగళవారం ఆటో బోల్తా పడిన సంఘటనలో అణికంటి లలితమ్మ (55) మృతి చెందారు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి.



డివైడర్ ఢీకొని బోల్తాపడ్డ ఆటో



లలితమ్మ (ఫైల్)

ఎస్ఐ విజయకుమార్ నాయక్ వివరాల మేరకు... మద్దికెర గ్రామానికి చెందిన 16 మంది వ్యవసాయ కూలీలు అరుణాచలం దైవదర్శనానికి వెళ్లేందుకు మంగళవారం ఉదయం బయలుదేరారు. మద్దికెర నుంచి గుంతకల్లు రైల్వేస్టేషన్‌కు రెండు ఆటోల్లో బయలుదేరారు. మార్గమ ధ్యలో ఆటో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న అణికంటి లలితమ్మకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే కర్నూలు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఆమె మృతి చెందింది. అలాగే ఈశ్వరమ్మ అనే మహిళతో పాటు మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలలకు తరలించారు. కాగా మృతి చెందిన లలితమ్మకు భర్త శ్రీనివాసులుతో పాటు ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. ఈ మేరకు ఎస్ఐ విజయకుమార్ నాయక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

గడివేముల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిందుకూరు గ్రామానికి చెందిన కమాల్‌సా (67) అనే వ్యక్తి పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కమాల్‌సా గత కొన్ని సంవత్సరాల నుంచి అనారోగ్యంతో బాధపడుతుండేవాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది మంగళవారం పురుగు మందు తాగాడు. గమనించిన చుట్టుపక్కల వారు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యువకుడి అదృశ్యం

గడివేముల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): గడివేములకు చెందిన వినోద్‌కుమార్ అనే యువకుడు అదృశ్యమయాడని ఎస్ఐ నాగార్జునరెడ్డి తెలిపారు. గత నెల 31న ఫంక్షన్ ఉందని ఇంటిలో నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో తండ్రి రాజు పోలీసులను ఆశ్రయించాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఫర్టిలైజర్ యజమానిపై కేసు నమోదు

కోడుమూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్న శ్రీలక్ష్మీ ఫర్టిలైజర్ షాపు యజమానిపై కేసు నమోదు చేసినట్లు మంగళవారం ఎస్ఐ డీవై స్వామి తెలిపారు. రసాయనిక ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధికంగా విక్రయించాడని మండలంలోని బైన్‌దొడ్డి గ్రామానికి చెందిన రైతు చిన్న వీరన్న ఫిర్యాదు చేశారన్నారు. అధిక ధరలకు విక్రయిం చిన ఫర్టిలైజర్ యజమాని పట్నం కృష్ణమూర్తిపై చీటింగ్, ఎసెన్షియల్ కమ్యూనిటీ యాక్ట్ కింద కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు.

పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం



చెక్కు పంపిణీ చేస్తున్న ఏఎస్పీ హుసేన్ పీరా

కర్నూలు క్రైం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామని అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా భరోసా ఇచ్చారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో పదవీ విరమణ, సాధారణ, అనారోగ్యం, ప్రమాదంలో మృతి చెందిన పోలీసు కుటుంబాలతో పోలీసు వెల్ఫేర్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.హీరూ, ఏ.సతీష్, డి.మునిస్వామి, ఎస్.మాలిక్ అహ్మద్, ఎస్.ఖాజావీర్, రేబకమ్మ కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల కాంట్రిబ్యూషన్ ఫండ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డీఎస్పీలు భాస్కర్‌రావు, ప్రసాద్, ఏవో విజయలక్ష్మి, ఆర్ఐలు జావేద్, నారాయణ, డీపీవో సిబ్బంది, పోలీసు సంఘం అధ్యక్షుడు నాగరాజు, ఏపీ హోంగార్డు వెల్ఫేర్ అసోసియేషన్ కర్నూలు జిల్లా ప్రెసిడెంటు సాయికృష్ణ, వైస్ ప్రెసిడెంట్ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న సన్నిధిలో యూపీ మంత్రి



మంత్రిని సన్మానిస్తున్న అర్చకులు, వేదపండితులు

నంద్యాల కల్చరల్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): శ్రీశైల క్షేత్రాన్ని మంగళవారం ఉత్తరప్రదేశ్(యూపీ) రాష్ట్రానికి చెందిన వొకేషనల్ విద్యాశాఖ మంత్రి కపిల్‌దేవ్ అగర్వాల్ దర్శించుకున్నారు. స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ వేదాశ్వీరచన మండపంలో మంత్రి కపిల్‌దేవ్ అగర్వాల్‌ను ఆలయ అర్చకులు ఘనంగా సన్మానించారు.

ఉల్లి పంటను వదిలేసిన రైతు

నందికొట్కూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్యాల గ్రామం వద్ద రామకృష్ణ అనే రైతు తనకు ఉన్న రెండు ఎకరాల్లో పొలంలో ఉల్లి సాగు చేశారు. కోత దశకు రావడంతో ఉల్లిని కోసేందుకు సిద్ధం కాగా ప్రస్తుతం ఉన్న ధరను గమనించి పొలంలో నుంచి బయటకు తీసేందుకు కూడా ఖర్చులను భరించలేక వదిలేశాడు. దీంతో గొర్రెల కాపరులు గొర్రెలను మేపుకున్నారు. ఎకరాకు రూ.60 వేల నుంచి 80 వేల వరకు ఖర్చవుతోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. వర్షాలు అధికంగా ఉండడంతో దిగుబడి చాలా తగ్గింది. కేవలం ఎకరాకు 40 క్వింటాళ్ల దిగుబడి రావడం గగనమైపోతోంది. రైతుకు రూ.40 వేల నుంచి 50 వేల వరకు నష్టం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఉల్లిపంటను మేస్తున్న గొర్రెలు

రేపు వినాయక విగ్రహాల నిమజ్జనం

• కర్నూలు కేసీ కెనాల్‌లో గంగమ్మ ఒడిలో కలవనున్న 730 విగ్రహాలు
• నిమజ్జనం రోజు ట్రాఫిక్ మళ్లింపు
• 1,858 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు
• డ్రోన్, సీసీ కెమెరాలతో గట్టి నిఘా
• ప్రజలు పోలీసులకు సహకరించాలి : ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు క్రైం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): వినాయక పర్వదినం రోజు నుంచి మండపాల్లో ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన గణనాథుని విగ్రహాలను గురువారం నిమజ్జనానికి తరలించనున్నారు. ఇందుకోసం భారీ పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. మంగళవారం ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన నగరంలో 730 గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని సూచించారు.



ట్రాఫిక్ మళ్లింపు

నిమజ్జనం సందర్భంగా గురువారం నగరంలో ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి వినాయక నిమజ్జనం పూర్తయ్యే వరకు ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందని తెలిపారు.

• ఆర్టీసీ బస్టాండు నుంచి రాజ్‌విహార్ సెంటర్, ప్రభుత్వ ఆసుపత్రి, వినాయక ఘాట్, గాయత్రీ ఎస్టేట్ వరకు ఎటువంటి వాహనాలకు అనుమతులు ఉండదు. వాహనాల రాకపోకలు నిషేధం.

• బస్టాండు నుంచి ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలను బళ్లారి చౌరస్తా మీదుగా కల్లూరు చెన్నమ్మ సర్కిల్, గుత్తి పెట్రోల్ బంక్, బిర్లా జంక్షన్, మద్దూరు నగర్ సర్కిల్, సీ.క్యాంపు మీదుగా నంద్యాల చెక్‌పోస్టు వైపు వాహనాల రాకపోకాలు సాగించాలి.

• ఆత్మకూరు, నంద్యాల, నందికొట్కూరు, నంద్యాల చెక్‌పోస్టు వైపు నుంచి నగరంలోనికి వచ్చే వాహనాలు సీ.క్యాంపు, బిర్లాగేటు, గుత్తి పెట్రోల్ బంకు నుంచి కల్లూరు చెన్నమ్మ సర్కిల్, బళ్లారి చౌరస్తా మీదుగా ఆర్టీసీ బస్టాండుకు చేరుకుంటాయి.

• హైదరాబాదు, గద్వాల, అలంపూరు నుంచి వచ్చే వాహనాలు తుంగభద్ర బ్రిడ్జి, సంతోష్‌నగర్, బళ్లారి చౌరస్తా మీదుగా కర్నూలు ఆర్టీసీ బస్టాండుకు చేరుకుంటాయి.

• అనంతపురం, డోన్ నుంచి వచ్చే వాహనాలు గుత్తి పెట్రోల్ బంకు, బళ్లారి చౌరస్తా మీదుగా ఆర్టీసీ బస్టాండుకు చేరుకుంటాయి.

• నిమజ్జనం పూర్తయిన తర్వాత నిమజ్జన వాహనాలు దేవనగర్ మీదుగా కృష్ణానగర్, కల్లూరు బ్రిడ్జి మీదుగా బయటకు వెళతాయి.

భారీ బందోబస్తు

వినాయక నిమజ్జనం సందర్భంగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. బందోబస్తు విధుల్లో అడిషనల్ ఎస్పీలు, 12 మంది డీఎస్పీలు, 72 మంది సీఐలు, ఆర్ఐలు, 146 మంది ఎస్ఐలు, 412 మంది ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, 718 మంది పోలీసు కానిస్టేబుళ్లు, 14 మంది ఏఆర్, 34 మంది మహిళా పోలీసులు, 17 మంది స్పెషల్ పార్టీ పోలీసులు, 459 మంది హోంగార్డులను బందోబస్తు విధులకు ఏర్పాటు చేశామని ఎస్పీ వివరించారు. అలాగే డ్రోన్లు, సీసీ కెమెరాలతో గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. అలాగే వినాయక ఘాట్ల వద్ద బాంబు డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ బృందాలతో తనిఖీలు చేస్తున్నామన్నారు. అనుమానిత వస్తువులు గానీ, వ్యక్తులు గానీ ఉంటే 100 లేదా 112కు ఫోన్ చేయాలని, లేకపోతే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అత్యవసర 108, ఫైర్, అంబులెన్సులు, పోలీసువాహనాల సేవల కోసం పోలీసుల అనుమతి పొందిన వాహనాలు మాత్రమే నిమజ్జన మార్గంలో అనుమతిస్తామన్నారు.

జాగ్రత్తలు పాటించాలి

విగ్రహాలను క్రేన్లు, ట్రాక్టర్ల ద్వారా నిమజ్జనానికి తీసుకెళ్లే సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. అలాగే నిమజ్జనంలో కేసీ కెనాల్ ఘాట్లు, కాలువలకు చిన్నారులు, మహిళలు దూరంగా ఉండాలన్నారు. ఇతరులకు ఇబ్బంది కలుగకుండా అల్లరి మూకలపై గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎవరైనా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

రేషన్ మాఫియా దందా

• పత్తికొండలో 133 క్వింటాళ్ల బియ్యం పట్టివేత
• లారీ సీజ్.. బియ్యం గోడౌన్‌కు తరలింపు
• అక్రమార్కులపై చర్యలు
• ఆర్డీవో భరత్‌నాయక్



రేషన్ బియ్యాన్ని తూకం వేస్తున్న రెవెన్యూ అధికారులు

పత్తికొండ టౌన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): 'అక్రమార్జన కు కాదేదీ అనర్హం' అన్నట్టు కొందరు రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించి జేబులు నింపుకుంటున్నారు. అక్రమార్కులు రేషన్ బియ్యాన్ని లారీల్లో తరలిస్తూ పట్టుబడ్డారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్ రేషన్ బియ్యంగా నిర్ధారించి లారీని సీజ్ చేసి పోలీసులకు అప్పగించారు. ఈ సంఘటన మంగళవారం పత్తికొండ పట్టణంలో చోటు చేసుకుంది. పత్తికొండ పట్టణంలో రేషన్ బియాన్ని అక్రమార్కులు లారీలో లోడు చేసుకుని ఆదోనికి తరలిస్తుండగా హీరో షోరూం వద్ద గుంతలో లారీ ఇరుక్కుపోయింది. ఆ లారీని ఎక్సవేటర్ సాయంతో ఈ బయటకు తీసే క్రమంలో లారీలో ఉన్న రేషన్ బియ్యం కిందపడ్డాయి. దీంతో స్థానికులు రేషన్ బియ్యంగా గుర్తించారు. వారు వెంటనే ఆర్డీవో భరత్‌నాయక్, రెవెన్యూ అధికారులకు సమాచారమిచ్చారు. ఆర్డీవో భరత్‌నాయక్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని ఆరా తీశారు. లారీ డ్రైవర్ ను విచారించగా పొంతనలేని సమాధానం చెప్పడంతో లారీని సీజ్ చేసి పోలీసులకు అప్పగించారు. లారీని గోడౌన్‌కు తరలించి తూకం వేశారు. 236 బ్యాగుల్లో 133.3 క్వింటాళ్ల బియ్యాన్ని రెవెన్యూ అధికారులు గోడౌన్‌లో భద్రపరిచారు.



లారీ డ్రైవర్‌ను విచారిస్తున్న ఆర్డీవో

బియ్యం సేకరించేది ఇలా..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పేదలకు నెలనెలా ఉచితంగా బియ్యం సరఫరా అవుతాయి. రేషన్ మాఫియా కొందరు పేదల నుంచి, రేషన్ డీలర్ల నుంచి బియ్యాన్ని ఏజెంట్ల ద్వారా సేకరిస్తున్నారు. ఆ బియ్యాన్ని కర్నూలు రోడ్డులోని ఓ గోడౌన్‌లో భద్రపరిచి అక్కడి నుంచి లారీల్లో ఆదోని ప్రాంతానికి, అక్కడి నుంచి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

పట్టుబడింది ఇలా..

పత్తికొండ పట్టణంలోని కర్నూలు రోడ్డులో అక్రమ వ్యాపారులు దుకాణాలను అద్దెకు తీసుకుని బియ్యాన్ని అద్దె గదుల్లో నిల్వ చేసుకుంటున్నారు. వందలాది క్వింటాళ్లను సేకరించిన తర్వాత వాహనాల్లో ఆదోనికి తరలించి పెద్దఎత్తున సొమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం.

అక్రమ బియ్యం గోడౌన్‌కు తరలింపు

లారీలో పట్టుబడిన బియ్యాన్ని ఆర్డీవో భరత్‌నాయక్ సీజ్ చేసి పోలీసులకు అప్పగించారు. లారీని సివిల్ సప్లై గోదాముకు తరలించారు. అక్కడ సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ జహనాజీ, ఆర్ఐ శ్రీనివాసరావు పట్టుబడిన బియ్యాన్ని తూకం వేసి గోడౌన్‌లో భద్రపరిచారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేశారు.

అక్రమార్కులపై చర్యలు తప్పవు

పేదలకు దక్కాల్సిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు. అక్రమంగా తరలిస్తున్న బియ్యం వ్యవహారంలో సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపైన చర్యలు తీసుకుంటాం. **- భరత్‌నాయక్, ఆర్డీవో**

వెదుర్ల అక్రమ రవాణా

• నల్లమలలో అటవీ శాఖాధికారుల దాడులు
• పట్టుబడిన వాహనం • రెండు వాహనాలకు ఒకే నెంబర్

రుద్రవరం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): నల్లమల అడవిలో వెదురు అక్రమ రవాణాపై అటవీ శాఖ అధికారులు దాడి చేపట్టారు. ఈ దాడుల విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పట్టుబడిన రెండు వాహనాలకు ఒకే వాహనాలకు ఒకే నెంబర్ ఉండటం గమనార్హం. రుద్రవరం ఫారెస్టు సబ్‌డివిజన్ పరిధిలో చలమ రైంజ్ పచ్చర్ల బోగదా మధ్య నాలుగు రోజుల కిందట మొబైల్ పార్టీ అధికారులు దాడులు చేశారు. ఈ దాడిలో వెదురులతో పాటు వాహనం కూడా పట్టుకున్నారు. సుమారు 45 రోజుల క్రితం రుద్రవరం మండలం ఎల్లావత్తుల గ్రామ సమీపంలో మొబైల్ పార్టీ అధికారుల దాడిలో మరో వాహనం వెదురులతో పట్టుబడింది. ఎల్లా వత్తుల గ్రామ సమీపంలో పట్టుబడిన వాహనాన్ని గాజులపల్లె కలప డిపోకు తరలించారు. అటవీ ప్రాంతంలో పచ్చర్ల, బోగదా మధ్య పట్టుబడిన వాహనం ఏకో టూరిజం వద్ద ఉంచారు. ఈ రెండు వాహనాలకు ఏపీ 37టీఏ6567 నెంబర్లను కలిగి ఉన్నాయి.



గాజులపల్లె డిపోలో సీజ్‌చేసిన వాహనం



అదే నంబర్‌తో పచ్చర్లలో మరో వాహనం

జీజీహెచ్ సూపరింటెండెంట్‌కు పదోన్నతి

• అదనపు డీఎంఈగా నియామకం
• ఉత్తర్వులు జారీ చేసిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ

కర్నూలు హాస్పిటల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.కే.వెంకటేశ్వర్లుకు అడిషనల్ డీఎంఈ (డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్)గా పదోన్నతి లభించింది. ఈమేరకు రాష్ట్రంలోని ఐదుగురు ప్రొఫెసర్లకు అడిషినల్ డీఎంఈగా పదోన్నతులు ఇస్తూ వైద్యఆరోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.కే.వెంకటేశ్వర్లు కూడా ఉన్నారు. 2024 అక్టోబరు 29న జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన 10 నెలల తర్వాత అడిషినల్ డీఎంఈగా పదోన్నతి లభించి రెగ్యులర్ సూపరింటెండెంట్‌గా కొనసాగనున్నారు. కర్నూలు జిల్లా గూడూరుకు చెందిన డాక్టర్ వెంకటేశ్వర్లు 1 నుంచి 12వ తరగతి వరకు కోరుకొండ సైనిక్ స్కూల్‌లో చదివారు. గుంటూరు మెడికల్ కాలేజీలో ఎంబీ బీఎస్, ఎంఎస్ ఆర్థో పూర్తిచేసి 1998 నుంచి కర్నూలు మెడికల్ కాలేజీలో ఆర్థోపెడిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా వైద్యవృత్తిలో చేరారు. రెండేళ్లు అసోసియేట్ ప్రొఫెసర్‌గా వరంగల్‌లో పని చేసి తిరిగి కర్నూలుకు వచ్చారు. 2015లో ప్రొఫెసర్‌గా 2024 అక్టోబరు 28న కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా నియమితులయ్యారు. ప్రస్తుతం అడిషినల్ డీఎంఈగా పదోన్నతి పొందారు.



డాక్టర్ వెంకటేశ్వర్లు

కొత్త ప్రిన్సిపాళ్ల నియామకం

• పలువురు సూపరింటెండెంట్ల బదిలీ

అమరావతి, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని మూడు ప్రభుత్వ వైద్య కళాశాలలకు కొత్త ప్రిన్సిపాళ్లను, నాలుగు బోధనాసుపత్రులకు ప్రభుత్వం సూపరింటెండెంట్లను నియమించింది. ఈ మేరకు ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ఎం.టి.కృష్ణబాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. విజయనగరం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ దేవీ మాధవిని, అనంతపురం వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ విజయశ్రీని నియమించింది. విజయనగరం బోధనాసుపత్రి సూపరింటెండెంట్ అప్పలనాయుడును బదిలీ చేసి శ్రీకాకుళం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమించింది. మచిలీపట్నం జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ సౌమినిని నియమించింది. ఆంధ్ర మెడికల్ కాలేజీ సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ కిశోర్‌కు అడిషనల్ డైరెక్టర్‌గా పదోన్నతి కల్పించి పలాసలోని కిడ్నీ రిసెర్చ్ సెంటర్ సూపరింటెండెంట్‌గా నియమించింది. పలాస కిడ్నీ సెంటర్ సూపరింటెండెంట్‌గా ఉన్న డాక్టర్ అల్లు పద్మను విజయనగరం బోధనాసుపత్రి సూపరింటెండెంట్‌గా బదిలీ చేసింది. నంద్యాల ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరిని అనంతపురం ప్రభుత్వాసుపత్రికి బదిలీ చేశారు. ఆరోగ్యశాఖలో రెండు రోజుల క్రితం ఏడుగురు సీనియర్ ప్రొఫెసర్లకు అడిషనల్ డైరెక్టర్లుగా పదోన్నతులు కల్పించి ఈ బదిలీలు చేపట్టింది.

జాతీయ పారా త్రోబాల్ చాంపియన్‌గా ఏపీ జట్టు

● సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు
● కెప్టెన్ రోశిరెడ్డి

నంద్యాల హాస్పిటల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): 4వ జాతీయ స్థాయి పారా త్రోబాల్ చాంపియన్‌షిప్‌ను ఆంధ్రప్రదేశ్ పారా త్రోబాల్ పురుషుల జట్టు కైవసం చేసుకున్నట్లు పారా త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్లపల్లి సూర్యనారాయణ, గంగాకైలాసరెడ్డి మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 29నుంచి 31వరకు కోయంబత్తూరులో నిర్వహించిన పోటీల్లో 12రాష్ట్రాల జట్లు పాల్గొన్నాయన్నారు. ఆంధ్రా జట్టు వెన్నపూస రోశిరెడ్డి నాయకత్వంలో బరిలో దిగి కర్ణాటక, రాజస్థాన్, పాండిచ్చేరి రాష్ట్రాల జట్లతో గెలుపొంది తుదిపోరుకు చేరుకుందన్నారు. ఫైనల్ పోటీలో జార్ఖండ్ జట్టుపై గెలుపొంది చాంపియన్‌గా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా కెప్టెన్ రోశిరెడ్డి మాట్లాడుతూ ప్రథమంగా జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ జట్టు చాంపియన్‌గా నిలవడం గర్వకారణమన్నారు. సహకరించిన తోటి క్రీడాకారులకు ఏపీ త్రోబాల్ సంఘానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



కప్‌తో ఆంధ్రప్రదేశ్ పారా త్రోబాల్ జట్టు

నంద్యాల

నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం, పాణ్యం

టీడీపీ మండల కన్వీనర్‌గా లింగస్వామి గౌడు



కొత్తపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కొత్తపల్లి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్‌గా లింగస్వామిగౌడు నియమాకమయ్యారు. మండలంలోని శివపురం గ్రామానికి చెందిన లింగస్వామి గౌడు టీడీపీ అభివృద్ధి కోసం చేసిన సేవలను గుర్తించి అధిష్ఠానం పదవి అప్పజె ప్పారని ఎమ్మెల్యే జయసూర్య తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన పథకా లను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే లింగస్వామిగౌడ్‌కు సూచిం చారు.

మోహన్‌రెడ్డికి పలువురి అభినందనలు



జూపాడుబంగ్లా, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మండ్లెం గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు గుండ్రెడ్డి మోహన్‌రెడ్డికి టీడీపీ మండల కన్వీనర్‌గా పార్టీ అధిష్ఠానం నియమించింది. ప్రస్తుతం ఉన్న మండల కన్వీనర్ వెంకటేశ్వర్లుయాదవ్‌కు యాదవకార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించింది. వీరిద్దరికి మండల నాయకులు గిరీశ్వరరెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాసులు, రామ్మోహన్‌రెడ్డి, పరమేశ్వరెడ్డి, వెంకటేశ్వర్లుయాదవ్, రవికాంత్, రవికుమార్ యాదవ్ తదితరులు అభినందనలు తెలిపారు.

అతిథి అధ్యాపక పోస్టులకు ఇంటర్వ్యూలు

నందికొట్కూరు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): నందికొట్కూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా.ఆర్.సునీత తెలిపారు. బోటనీ-1, కామర్స్-1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఓసీ, బీసీ అభ్యర్థులకు పీజీలో 55 శాతం మార్కులు, ఎస్సీఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు సాధించిన వారు అర్హులన్నారు. నెట్,సెట్, పీహెచ్‌డీ ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. అర్హత గల అభ్యర్థులు 8న ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి



పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

నంద్యాల రూరల్, సెప్టెంబర్ 2 (ఆంధ్రజ్యోతి) : ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం కార్యాలయంలో 6న చేపట్టే చలో విజయవాడ పోస్టర్లను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యారంగ సమస్యలను గాలికివదిలేసిందని ఆరోపించారు. ఫీజులు పూర్తిగా చెల్లిస్తేనే పరీక్షలకు అనుమతి ఇస్తామని యాజమాన్యాలు తేల్చిచెప్పడంతో తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో, జూనియర్ కళాశాలలో విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని నిషేధిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తిరుమలరావు కుటుంబానికి అండగా ఉంటా



తిరుమలరావు కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న బైరెడ్డి

జూపాడుబంగ్లా, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): తంగడంచ గ్రామానికి టీడీపీ కార్యకర్త తిరుమలరావు ఇటీవల మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరెడ్డి మంగళవారం గ్రామానికి చేరుకుని కుటుంబాన్ని పరామర్శించారు. తిరుమలరావు పార్టీ కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని బైరెడ్డి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాకరవాడ చిన్నవెంకటస్వామి, గోకారి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను అమలు చేయాలి

పగిడ్యాల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఐ పార్టీ మండల కార్యదర్శి అబ్దుల్ మజీద్ అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆరోపించారు. అనంతరం శివరాముడుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ పార్టీ నాయకులు కలామ్, రహిమన్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

అద్దె వేలం పాట వాయిదా

నంద్యాల కల్చరల్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): నంద్యాల ప్రథమ నందీశ్వరస్వామి దేవస్థానానికి చెందిన కళ్యాణమండపం అద్దె వేలం పాట గురువారం జరగాలి. అయితే కొన్ని అనివార్యకారణాల వల్ల వేలంపాట వాయిదా వేస్తున్నట్లు ఆలయ ఈవో రామానుజన్ తెలిపారు. కళ్యాణమండపంలోని సప్లయర్స్‌సామాన్లు, డెకరేషన్‌కు సంబంధించిన వేలం పాట గురువారం యధావిధిగా కొనసాగుతాయని, మిగతా అద్దె వేలం పాట తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

టిడ్కో గృహాలకు దరఖాస్తులు

నంద్యాల రూరల్, సెప్టెంబర్ 2 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ఎస్సార్బీసీ సమీపంలో ఉన్న 1019 టిడ్కో గృహాలకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శేషన్న తెలిపారు. మంగళవారం ఉదయం ఆయన ఏసీపీ, టిడ్కో బృందంతో కలిసి ఆ ఇళ్లను పరిశీలించి అక్కడ నివాసముంటున్న ప్రజలనడిగి సమస్యలను తెలుసుకున్నారు. లబ్ధిదారులకు బ్యాంక్‌లోన్ ప్రాసెస్, రిజిస్ట్రేషన్, మార్ట్‌గేజీ ప్రక్రియలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం, టిడ్కో సీఎల్‌టీసీ, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువా విరాళం

మహానంది, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మహానంది మండలం గాజులపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాల(డిపెఎ)కు నంద్యాల రోటరీ క్లబ్ జాయింట్ సెక్రటరీ లక్కా నాగభూషణం బీరువాను విరాళంగా మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు వివేకానందారెడ్డి, సెక్రటరీ బాలకృష్ణ, సభ్యులు ప్రసాదరెడ్డి, మోహన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, మాజీ అధ్యక్షుడు దండే దస్తగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీశైలం ఆలయ సీఎస్‌వోగా శ్రీనివాసరావు బాధ్యతలు



శ్రీశైలం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం ఆలయ ముఖ్య భద్రతా అధికారి (సీఎస్‌వో)గా శ్రీనివాసరావు మంగళ వారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. శ్రీశైలం ఆలయ సీఎస్‌వోగా విధుల్లో చేరడం ఆనందంగా ఉందన్నారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా సెక్యూరిటీ విభాగం ఎలా పనిచేయాలనే దానిపై టీం వర్క్ చేస్తామన్నారు. దేవస్థానంలో విధులను నిర్వర్తించేందుకు అవకాశం కల్పించిన దేవదయ శాఖ కమిషనర్, దేవస్థానం అధికారులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



భోజనం గ్రామం వద్ద ప్రమాదకరంగా మారిన కుందూనది



బండిఆత్మకూరు దర్గాను చుట్టుముట్టిన కుందూనది



దళితవాడలోకి చేరిన నీరు

రక్షణ ఏదీ?

- ఏటా కోతకు గురవుతున్న గ్రామాలు
- రక్షణ గోడ నిర్మించాలని ప్రజల వేడుకోలు

బండిఆత్మకూరు, సెప్టెంబర్2(ఆంధ్రజ్యోతి):ఏటేటా కుందూనది తీర గ్రామాన వద్ద ప్రాంతాలు కోతకు గురవుతూనే ఉన్నాయి. ఈ ఏడాది శ్రీశైలానికి ముందుగానే నీరు చేరడంతో దాదాపు బ్యాక్ వాటర్ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 40 రోజులుగా వేలాది క్యూసెక్కుల నీరు దిగువన ఉన్న కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల నీటి ప్రాజెక్టులకు తరలివెళ్తుంది. దీంతో మండలంలోని భోజనం, సంతజూటూరు, కాకనూరు, బండిఆత్మకూరు గ్రామాల నదిఒడ్డున ఉన్న తీరప్రాంతం కోతకు గురవుతున్నాయి. ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఎప్పుడు ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కు బిక్కుమంటూనే కాలం వెళ్లదీస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో తీర గ్రామాల కోతగురయ్యే ప్రాంతాల వద్ద రక్షణ గోడలకు రూ. కోటికి పైగానే నిధులు విడుదల కాగా భూమి పూజలు చేశారే తప్ప పనులు మాత్రం ప్రారంభించలేదు. రక్షణ గోడల నిర్మాణాలను చేపట్టాలని గత కొన్నేళ్ల నుంచి అధికారులను ప్రజాప్రతినిధులను కోరినా పట్టించుకోవడం లేదు. కూటమి ప్రభుత్వమైన స్పందించి నిధులు విడుదల చేసి రక్షణ గోడ నిర్మాణాన్ని పూర్తి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మహానేతలను స్మరించుకోవాలి: ఎమ్మెల్యే



ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే జయసూర్య, మాండ్ర శివానందరెడ్డి, గౌరువెంకటరెడ్డి

జూపాడుబంగ్లా, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): బడుగు, బలహీనవర్గాలకు సేవలు అందించిన మహానేతలను స్మరించుకోవాలని నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య, టీడీపీ నంద్యాల, నందికొట్కూరు నియోజకవర్గ ఇన్‌చార్జీలు మాండ్రశివానందరెడ్డి, గౌరువెంకటరెడ్డి అన్నారు. మండలంలోని పారుమంచాల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్, దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టీరామరావు, అమరజీవి పొట్టిశ్రీరాములు, మద్దూరు సుబ్బారెడ్డి విగ్రహాలను ఘనంగా ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని నిర్మించిన మహానుభావుడని, నేటికి ఆయన రాసిన చట్టాలు అమలు అవుతున్నాయని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టీరామరావు మన రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పార్టీ టీడీపీని స్థాపించి 9 నెలల్లో ముఖ్యమంత్రిగా ఎన్నికై పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేసిన మహనీయుడని అన్నారు. ఆంధ్రరాష్ట్రకోసం ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగం మరవలేనిదని అన్నారు. దివంగత మహానేత నందికొట్కూరు సమితీ అధ్యక్షులు మద్దూరు సుబ్బారెడ్డి పనిచేసిన సమయంలో నియోజవర్గంలో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలు స్థాపన, చెరువులను ఏర్పాటు చేసిన నాయకుడని అన్నారు. కార్యక్రమంలో యాదవకార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లుయాదవ్, మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రసాదరెడ్డి, సొసైటీ చైర్మన్ శ్రీనివాసులు, సర్పంచ్ ప్రకాశం, టీడీపీ మండల నాయకులు సురేంద్రనాధరెడ్డి, మోహన్‌రెడ్డి, గిరీశ్వరరెడ్డి, పరమేశ్వరరెడ్డి, హరిసర్వోత్తమరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ సేవలు మరువలేనివి



రామకృష్ణ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

ఆత్మకూరు, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు డివిజన్ సీపీఎం పార్టీ ఉద్యమంలో కామ్రేడ్ రామకృష్ణ అందించిన సేవలు మరువలేనివని నాయకులు రణధీర్, రజాక్, సుధాకర్ పేర్కొన్నారు. మంగళవారం కామ్రేడ్ రామకృష్ణ 8వ వర్ధంతిని పురస్కరించుకుని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు వీరన్న, నాగేశ్వరరావు, ఇస్మాయిల్, కృష్ణమోహన్, సామేలు, మల్లయ్య, దస్తగిరి ఉన్నారు.

జ్వరాలతో అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర్

నంద్యాల హాస్పిటల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా, ఫైలేరియా వంటి జ్వరాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం నంద్యాలలోని జీజీహెచ్‌లో దోమలద్వారా వచ్చే వ్యాధులపై వైద్యాధికారులకు ఒకరోజు శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దోమలద్వారా వచ్చే వ్యాధులపట్ల వాటి నివారణ కోసం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కేసు నమోదైన తర్వాత ఎలా నివారణ చేయాలన్నదానిపై శిక్షణ ఇచ్చారు. డీఎంహెచ్‌వో డా.ఆర్.వెంకటరమణ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీరు నిల్వ ఉండి దోమలు వ్యాప్తిచెందే అవకాశం ఉందని, వైద్యులు, సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఎక్కడకూడా దోమలద్వారా జ్వరాలు వ్యాప్తిచెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సీజనల్ వ్యాధులపట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డీఎంఓ విజయ్‌రెడ్డి, జిల్లాలోని వైద్యాధికారులు పాల్గొన్నారు.

నానో యూరియాతో అధిక దిగుబడి



రైతులకు యూరియాపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

నంద్యాల రూరల్, సెప్టెంబర్ 2 (ఆంధ్రజ్యోతి) : నానో యూరియా, నానో డీఏపీ వాడకం వల్ల అధిక దిగుబడి సాధించవచ్చునని మండల వ్యవసాయాధికారి ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని కొత్తపల్లి, బిల్లాలపురం గ్రామాల్లో మంగళవారం పొలంబడి పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ వరి పంటలో ఎకరాకు 96 కిలోల నత్రజని, 32 కిలోల భాస్వరం, 32 కిలోల పొటాష్‌ను వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ సర్పంచ్ నారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారి మహేష్, రైతు సేవా కేంద్రం సిబ్బంది సురేశ్, శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థులకు కలెక్టర్ సత్కారం



విద్యార్థులకు జ్ఞాపికలను అందజేస్తున్న కలెక్టర్ రాజకుమారి

నంద్యాల ఎడ్యుకేషన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఎంబీబీఎస్ సీట్లు సాధించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులను కలెక్టర్ రాజకుమారి ప్రశంసిస్తూ సత్కరించారు. నందికొట్కూరు మండలం చిన్నటేకూరు అంబేడ్కర్ అకాడమీలో శిక్షణ పొందుతూ మెడికల్ ప్రవేశాల్లో ఉత్తీర్ణత సాధించి ఎంబీబీఎస్ సీట్లు పొందిన ప్రణయ్‌బాబు, నితీష్‌నాయక్‌లను నంద్యాల కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాజకుమారి అభినందిస్తూ మెమొంటోలతో సత్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులు మరింత ఉన్నత స్థానాలను సాధించేందుకు ఈ విజయాలు ప్రేరణ ఇస్తాయన్నారు. జిల్లా విద్యాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని అన్నారు. ప్రతి ఎంపికైన విద్యార్థికి పుస్తకాల కొనుగోలు కోసం రూ.లక్ష ఆర్థిక సహాయం మంజూరు చేశారు. ఈ ఏడాది అకాడమీలో 8 ఎంబీబీఎస్ సీట్లు, ఆరుగురు ఐఐటీ సీట్లు, 19 మంది ఎన్ఐటీ సీట్లు సాధించడం పట్ల అధ్యాపకులు కృషిని అభినందించారు. కార్యక్రమంలో ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీదేవి, అకాడమీ ప్రిన్సిపాల్ వేణుగోపాల్, అకాడమిక్ ఇంచార్జి ఉమామహేశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



ఆర్డీవో నాగజ్యోతికి వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

ఆత్మకూరు, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): పాములపాడు మండలంలోని ఇస్కాల గ్రామంలో భవనాశి నది వరదల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా రైతు సంఘం కార్యదర్శి సుంకన్న, సీపీఐ తాలుకా కార్యదర్శి ప్రతాప్ పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు ఆర్డీవో నాగజ్యోతికి వారు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భవనాశి ఉప్పొంగి ప్రవహించడం వల్ల పంటలు పూర్తిగా నష్టపోయాయని, రైతులకు పంటల బీమా కింద ఎకరాకు రూ.40వేలు పరిహారం అందించాలని కోరారు.

ఘనంగా పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు

జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. టీడీపీ, జనసేన, బీజేపీ, అభిమానులు నాయకులు కేక్‌లు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో బైక్‌ర్యాలీ నిర్వహించారు. రక్తదాన శిబిరాల్లో నాయకులు పాల్గొని రక్తదానం చేశారు. అలాగే అభిమానులు ఆసుపత్రుల్లో బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు.



నందికొట్కూరులో రక్తదానం చేస్తున్న జనసేన నాయకులు



గడివేములలో కేక్ కట్ చేస్తున్న ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ చింతా సురేష్ బాబు



టీడీపీ యువనాయకుడు ఎన్‌ఎండీ ఫిరోజ్‌కు కేక్ తినిపిస్తున్న జనసేన నాయకులు



ఆత్మకూరులో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

సామాజిక తనిఖీపై ప్రజావేదిక



వివరాలు చదివి వినిపిస్తున్న అధికారి

ఆత్మకూరు రూరల్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో 2024-2025 ఏడాదికి జరిగిన ఉపాధి పనులపై జిల్లా అధికారులతో కలిసి ప్రజా వేదిక కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ ప్రజా వేదికలో ప్రిసైడింగ్ అధికారి,జిల్లా నీటి యామాన్య సంస్థ పథక సంచాలకులు సూర్యనారాయణ,స్టేట్ రీసోర్స్ పర్సన్‌చంద్రమోహన్,జిల్లా విజిలెన్స్ అధికారులు షీబా,పరమేశ్వరుడు,సహాయ పథక సంచాలకులు ఏసుదాసులు పాల్గొన్నారు. కొన్ని పనుల్లో తేడాలు ఉండడంతో రికవరీకి ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ ఉమ్మర్, ఏపీవో నాగమ్మ, మనోహర్,సోషల్ ఆడిట్ సిబ్బంది,ఉపాధి సిబ్బంది, గృహ నిర్మాణ శాఖ సిబ్బంది, వెటర్నరీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

శ్రీశైలక్షేత్రంలో ప్రత్యేక పూజలు



విశేష పూజలందుకుంటున్న కుమారస్వామి



శివపార్వతుల హరికథా గానం

నంద్యాల కల్చరల్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): శ్రీశైల క్షేత్రంలో మంగ ళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవస్థాన సేవగా లోక కళ్యాణార్థనం ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరునికి శనగలతో విశేషార్చనలు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని సుబ్రహ్మణ్యస్వామికి విశేష పూజలను నిర్వహించారు. శ్రీశైల క్షేత్రపాలకుడై బయలు వీరభద్రస్వామి పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం,గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో అభిషేకం నిర్వహించారు.అనంతరం స్వామి అమ్మవార్లకు ఉయాల సేవను పురష్కరించుకొని స్వామి అమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు నిర్వహించారు. నిత్య కళారాధనలో భాగంగా భాగవతారణి లక్ష్మీమహేష్‌చే శివపార్వతుల కళ్యాణం హరికథాగానం ఆకట్టుకుంది.

లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

వెలుగోడు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం సూచించిన లక్ష్యాలను ఆయా శాఖ అధికారులు సకాలంలో పూర్తి చేయాలని నీటి యామాన్య సంస్థ పీడీ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హౌసింగ్, హార్టికల్చర్ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏపీవో నాగజ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ వర్ధంతి



నంద్యాలలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న నాయకులు

జిల్లాలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని కాంగ్రెస్, వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నాయకులు ఆసుపత్రుల్లో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.



ఆత్మకూరులో వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న వైసీపీ నాయకులు



నందికొట్కూరులో ...



మహానందిలో...



కొత్తపల్లిలో..

జాబ్ కార్డులు అందజేత



జాబ్ కార్డు అందజేస్తున్న సురేంద్ర కుమార్

వెలుగోడు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): వెలుగోడు మండలంలో ఇటీవల ఉపాధి పనులను అంబుడ్స్‌మెన్ సురేంద్ర కుమార్ తనిఖీ చేశారు. ఆ సమయంలో కొందరు జాబ్ కార్డులు లేవని ఆయన దృష్టికి తెచ్చారు. ఆయన ఏపీవో నాగజ్యోతి దృష్టికి తీసుకెళ్ళగా ఆమె వారి దరఖాస్తులను పరిశీలించి జాబ్ కార్డులను మంజూరు చేశారు. జాబ్ కార్డులను లబ్ధిదారులకు సురేంద్ర కుమార్ పంపిణీ చేశారు.

13న మెగా లోక్ అదాలత్

కోవెలకుంట్ల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టులో ఈనెల 13న మెగా లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు న్యాయాధికారి ప్రతిమ తెలిపారు. మంగళవారం కోర్టు ఆవరణంలో కోవెలకుంట్ల సర్కిల్ పరిధిలోని సీఐ, ఎస్ఐలతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కక్షిదారులతో మాట్లాడి లోక్ అదాలత్‌లో రాజీ అయ్యేలా చూడాలని సూచించారు. సమావేశంలో సీఐ హనుమంతునాయక్, ఎస్ఐలు మల్లికార్జునరెడ్డి, రమణయ్య, భూపాలుడు, సీనియర్ న్యాయవాదులు బాబు, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం


కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న డీపీఎం సలాం

రుద్రవరం, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయం రైతులకు ఎంతో లాభదాయకమని డీపీఎం సలాం అన్నారు. మంగళవారం నరసాపురం మెట్ట వద్ద ప్రకృతి వ్యవసాయ గో ఆధారిత వనరుల విక్రయ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి రామాంజనేయరెడ్డి, ఎన్ఎఫ్ఏ కరీం, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారులకు సహకరించండి

ఉయ్యాలవాడ, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ అధికారులు వ్యవసాయ అధికారులకు సహకరించాలని వ్యవసాయ మండల అధికారి శ్రీనివాసరెడ్డి కోరారు. మంగళవారం తహసీల్దారు కార్యాలయంలో ఆయా గ్రామాల సర్వేయర్లు, వీఆర్వోలతో ఆయన సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని రీ సర్వే గ్రామాల్లో 891 జాయింట్ ఎల్పీఎం ఉన్నాయన్నారు. వీటి వల్ల తమ సిబ్బందికి క్రాప్ బుకింగ్ చేయటం సాధ్యం కావటం లేదన్నారు. వీటిని క్షుణ్ణంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి జాయింట్ ఎల్పీఎంను తొలగించి క్రాప్ బుకింగ్‌కు సహకరించాలని ఆయన కోరారు. ఈ నెల 19లోపు జాయింట్ ఎల్పీఎంలను విడగొట్టాలని తహసీల్దారు సువర్ణాదేవి సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దారు ప్రసాద్‌బాబు, ఆర్ఐ అంకన్న ఉన్నారు.

ఆశా వర్కర్ల సంఘం రాష్ట్ర కౌన్సిలర్‌గా లక్ష్మీదేవి

కొలిమిగుండ్ల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ఆశా వర్కర్ల సంఘం రాష్ట్ర కౌన్సిలర్‌గా కొలిమిగుండ్లకు చెందిన ఆశావర్కర్ లక్ష్మీదేవి ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆశావర్కర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవిని అభినందించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు మహేష్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అనుమతుల్లేని ఎరువులు విక్రయిస్తే కేసులు


ప్యాపిలిలో రికార్డులను తనిఖీ చేస్తున్న అధికారులు

ప్యాపిలి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ అనుమతులు లేని ఎరువులు, మందులు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని విజిలెన్సు ఏవో విశ్వనాథ్ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఫర్టిలైజర్ దుకాణాల్లో ప్రభుత్వం అనుమతించిన కంపెనీల ఎరువులను, మందులను విక్రయించాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి రాజేష్, సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ ప్లీడర్‌గా గువ్వలకుంట్ల లక్ష్మణ్



డోన్ టౌన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ప్లీడర్‌గా గువ్వలకుంట్ల లక్ష్మణ్ నియమితులైయ్యారు. మంగళవారం ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డిని ఆయన స్వగృహంలో కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమం లో డోన్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీలం భాస్కర్ నాయుడు, అడ్వకేట్ అరుణ్, రామలింగం, రవికుమార్, శివరామకృష్ణ, పట్టణ అధ్యక్షులు రాఘవేంద్రగౌడు, మిలిటరీ ప్రసాద్, మద్దయ్యగౌడు, కురువ రవిప్రకాష్, ఉడుములపాడు నాగేంద్ర ఉన్నారు.

పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి


శిరివెళ్లలో సూచనలిస్తున్న సీఐ దస్తగిరి

శిరివెళ్ల, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి) : ముస్లింలు మిలాద్-ఉన్ నబీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ దస్తగిరి బాబు సూచించారు. శిరివెళ్లలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ చిన్న పీరయ్య ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలతో మంగళవారం సాయంత్రం శాంతి కమిటీ స మావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ పరమత సహనం పాటించి ప్ర శాంత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని సూచించారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి అభినందనలు


ప్రవీణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

కోవెలకుంట్ల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : కర్నూలు మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన ప్రవీణ్‌కుమార్‌ను మంగళవారం కోవెలకుంట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, అధ్యాపకులు మద్దిలేటి స్వామి అభినందిస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ముక్కమల్ల గ్రామానికి చెందిన గోపాలదాసు మత్తయ్య, రాకేలమ్మ దంపతుల కుమారుడు గోపాలదాసు ప్రవీణ్‌కుమార్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2021-23లో బైపీసీ చదివారన్నారు. అనంతరం నీట్‌లో ప్రతిభ కనబర్చడం హర్షనీయమన్నారు. అధ్యాపకులు వెంకటరమణ, నూర్జహాన్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

తలుపులు తెరుచుకోని రైతు సేవా కేంద్రం



రుద్రవరం, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముత్తలూరులో రైతు సేవా కేంద్రం మంగళవారం మధ్యాహ్నం వరకు తలుపులు తెరుచుకోలేదు. దీంతో రైతులు ఇబ్బంది పడ్డారు. జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

భారీగా తగ్గిన కంది సాగు

- సాధారణ సాగులో పావలా వంతుకు పడిపోయిన విస్తీర్ణం
- గతేడాది నష్టాలతో అన్నదాతల విముఖత
- గిట్టుబాటు కాని ధరలు, సకాలంలో కురవని వర్షాలు


బెలుంశింగవరం వద్ద సాగు చేసిన కంది

కొలిమిగుండ్ల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఈయేడాది కంది సాగు భారీగా తగ్గిపోయింది. గత సంవత్సరం ఖరీఫ్‌లో కంది సాధారణ సాగు విస్తీర్ణం 37545 హెక్టార్లు కాగా, 43,000 హెక్టార్లలో రైతులు సాగుచేశారు. అయితే వర్షాభావ పరిస్థితులు, అకాల వర్షాలు, తెగుళ్ల కారణంగా తీవ్రంగా నష్టపోయారు. దీంతో ఈఏడాది రైతులు విముఖత చూపారు. జిల్లా వ్యాప్తంగా సాధారణ సాగు విస్తీర్ణాన్ని కూడా నోచుకోలేదు. ఇక కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్‌లో సాధారణ సాగు విస్తీర్ణం 4,252 ఎకరాలు కాగా, 1305ఎకరాలు మాత్రమే ఇప్పటి వరకు సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ లెక్కల ద్వారా తెలుస్తోంది. ఇందులో కొలిమిగుండ్ల మండలంలో 275ఎకరాలు, కోవెలకుంట్లలో 75ఎకరాల్లో ఉయ్యాలవాడలో 175ఎకరాలు, దొర్నిపాడులో 180ఎకరాలు, సంజామలలో 185ఎకరాలు, అవుకు మండలంలో 415 ఎకరాల్లో కంది పంటను సాగు చేశారు. ఒక్క ఏడాదిలోనే ఇంత పెద్ద ఎత్తున కంది సాగు విస్తీర్ణం పడిపోవడానికి అనేక కారణాలు ఉన్నట్లు అన్నదాతలు పేర్కొంటున్నారు.

ధరలు పడిపోవడమే..

ఈ యేడాది కంది సాగు విస్తీర్ణం తగ్గడానికి ధరలు పడిపోవడమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. గతేడాది కందులు క్వింటాల్ రూ.9000 వరకూ అమ్ముడయ్యాయి. అయితే ప్రస్తుతం కందులు రూ.6500కు మించి పలకడం లేదని అన్నదాతలు పేర్కొంటున్నారు. మరోవైపు ఈఏడాది జిల్లాలో ఖరీఫ్ సాగు సమయంలో అదనకు వర్షాలు కురవక పోవడం కూడా కారణంగా తెలుస్తోంది. మే లో సాధారణ వర్షపాతానికి మించి వర్షం కురిసింది. సరిగ్గా సాగు సమయంలో జూన్, జూలై మాసాల్లో సరైన వర్షాలు కురవక పోవడంతో చాలా ప్రాంతాల్లో కంది సాగు తగ్గిపోయినట్లు రైతన్నలు అభిప్రాయపడుతున్నారు.

ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదినం


పవన్ కల్యాణ్ బర్త్‌డే కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కోట్ల

డోన్‌రూరల్/బనగానపల్లె/అవుకు/సంజామల/ఆళ్లగడ్డ/దొర్నిపాడు/ బేతంచెర్ల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు మంగళవారం బనగానపల్లె, ఆళ్లగడ్డ, డోన్ నియోజకవర్గాల పరిధిలోని మండలాల్లో ఘనంగా నిర్వహించారు. జనసేన డోన్ నియోజకవర్గ నాయకుడు ఆలా మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ దేవరాయల సర్కిల్‌లో జనసేన జెండా ఆవిష్కరించారు. అనంతరం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో అభిమానులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కోట్ల పాల్గొని రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కోట్ల కేక్‌కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. పాత బస్టాండులో పేదలకు అన్నదానం నిర్వహించారు.

- బనగానపల్లె మండలం పాతపాడు గ్రామంలోని సచివాలయంలో జనసేన పార్టీ నాయకుడు షేక్షావలి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులను సత్కరించి, పీపీ కిట్లను అందించారు. విద్యార్థులకు, చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు.
- అవుకు పట్టణంలో జనసేన నాయకుడు పోతుల మురళి ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భారీ ఫ్లెక్సీని ట్రాక్టరుపై ఉంచి వీధుల్లో ఊరేగించారు.
- సంజామల మండలం ముదిగేడు గ్రామానికి చెందిన జనసేన నాయకులు వడ్ల బారె ఇమామ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మొక్కలు నాటారు.
- ఆళ్లగడ్డ జనసేన సమన్వయ కర్త మైలేరి మల్లయ్య ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.
- దొర్నిపాడు మండల కేంద్రంలో సాగునీటి సంఘ అధ్యక్షుడు నాయనగారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు. తెలుగు యువత అధ్యక్షుడు పసుపులేటి నారాయణ, నంద్యాల జిల్లా బలిజసంఘం అధ్యక్షుడు చెన్నంశెట్టి శ్రీనివాసులు మిఠాయిలు పంచి పెట్టారు.
- బేతంచెర్ల కొత్తబస్టాండు నుంచి పాతబస్టాండు వరకు జనసేన మండల నాయకులు మధు, మనోజ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. కేక్ కట్ చేసి అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం


మాట్లాడుతున్న జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సుదర్శన్‌బాబు

చాగలమర్రి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సుదర్శన్‌బాబు అన్నారు. మంగళవారం గ్రామంలోని 24 గంటల ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంబంధిత రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆశా వర్కర్లు, వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వందశాతం వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేసేలా చూడాలని అన్నారు. ఎమ్మార్ వ్యాక్సినేషన్ వేయాలని అన్నారు. జ్వరం, జలుబు, కళ్ల నుంచి నీరు కారడం వంటి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి మెరుగైన వైద్యం కోసం ప్రతిపాదనలు చేయాలని అన్నారు. చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని అన్నారు. పుట్టిన వెంటనే జీరో డోస్ వ్యాక్సినేషన్ వేయాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని అన్నారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించాలని అన్నారు. సమావేశంలో జిల్లా అధికారులు సంటెన్న, జగదీశ్వరప్ప, వైద్యులు అంజలి, హెచ్‌ఈ విజయభారతి, సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, ఆరోగ్య విస్తరణాధికారులు వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, హెచ్‌ఏ మనోహర్, ఎంఎల్‌హెచ్‌పీలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అందుబాటులో యూరియా: ఎమ్మెల్యే


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అఖిలప్రియ

ఆళ్లగడ్డ, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): రైతులందరికీ యూరియాను అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డలో యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ సమస్య గురించి ఇప్పటికే కలెక్టర్ మాట్లాడినట్లు తెలిపారు. సొసైటీలు, రైతు భరోసా కేంద్రాలకు యూరియా సరఫరా అయిందన్నారు. యూరియాను బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గత ప్రభుత్వ హయాంలో టీడీపీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందుల పాలు శారన్నారు. అవన్ని పక్కన పెట్టి కేవలం ప్రజాసంక్షేమం, అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించి పని చేస్తున్నారన్నారు. ఇది జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు బురదజల్లుతూనే ఉన్నారన్నారు. 'అస్క్ అఖిలప్రియ' అనే కార్యక్రమంతో యువతకు దగ్గరయ్యామన్నారు. సమస్యల పరిష్కారం కోసం 9993339350 అనే నంబరును తీసుకొచ్చామన్నారు. ఇది నాలుగవ తేదీనుంచి పని చేస్తుందన్నారు. ప్రజల సమస్యలు తీవ్రతను బట్టి ఐదు నిమిషాల్లో పరిష్కారం అయ్యేలా చేస్తామని చెప్పారు. ప్రజలు తమ సమస్యలను వాట్సాప్ ద్వారా కూడా తెలియజేయవచ్చాని వివరించారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

రుద్రవరం, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): విస్తారంగా వర్షాలు కురవడంతో సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, అప్రమత్తంగా ఉండాలని ఆలమూరు పీహెచ్‌సీ వైద్యాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆరోగ్యకేంద్రంలో ఆశాడే నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ మల్లేశ్వరీ, రసూల్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రైతులకు యూరియా కొరత తీర్చాలి

శిరివెళ్ల, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి) : మండలంలోని రైతులకు యూరియా కొరత లేకుండా అందించాలని టీడీపీ మండల కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, శిరివెళ్ల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మార్క్‌ఫెడ్ కార్యాలయంలో మేనేజర్ హరినాథరెడ్డి సన్మానించారు. మండలంలోని బోయలకుంట్ల, శిరివెళ్ల, యర్రగుంట్ల సొసైటీల పరిధిలోని రైతులకు అవసరమయ్యేంత యూరియాను సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉన్నారు.

కోవెలకుంట్లలో హిజ్రాల హల్‌చల్ ..

- పోలీస్‌స్టేషన్‌కు చేరిన పంచాయితీ

కోవెలకుంట్ల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : దసరా మామూళ్ల కోసం పట్టణంలో హిజ్రాలు హల్‌చల్ సృష్టించారు. మంగళవారం దుకాణాల వద్దకు వెళ్లి రూ.రెండువేలు, రూ.ఐదువేలు ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. దీంతో దుకాణాల వ్యాపారులు పెద్ద ఎత్తున పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని సీఐ హనుమంతునాయక్‌కు ఫిర్యాదు చేశారు. వ్యాపారాలు లేక తాము ఇబ్బంది పడుతుంటే హిజ్రాలు మామూళ్ల కోసం ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో హిజ్రాలను పోలీస్ స్టేషన్‌కు పిలిచి సీఐ మందలించారు. వ్యాపారులు ఇచ్చినంతా తీసుకోవాలని సూచించారు. గొడవలు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు.

నోటి క్యాన్సర్ నివారణపై అవగాహన


బహుమతి అందుకుంటున్న విద్యార్థి వర్షిణి

అవుకు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : పొగాకు వాడకం వల్ల వచ్చే నోటి క్యాన్సర్ నివారణపై అవగాహన ఉండాలని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లీశ్వరి అన్నారు. హెచ్‌ఎం మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థిని వర్షిణి టొబాకో (పొగాకు) వాడకంతో నోటి క్యాన్సర్‌తో పాటు పలు రకాల జబ్బుల బారిన పడతారని స్థానికులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. దీన్ని గుర్తించిన జిల్లా అధికారులు వర్షిణిని జిల్లాస్థాయిలో మొదటి బహుమతికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని ఉపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయులు రాధిక, నాగలక్ష్మి, విజయలక్ష్మి, పుష్పవతి, సుధా రాణి, యమునబాయి, రాజశేఖర్‌వర్మ పాల్గొన్నారు

'స్త్రీ శక్తి' బస్సులకు ఆదరణ

- రోజు రోజుకూ పెరుగుతున్న మహిళల రద్దీ



కొలిమిగుండ్ల, చాగలమర్రి గ్రామాల్లో బస్సు ఎక్కేందుకు ఎగబడుతున్న మహిళలు

కొలిమిగుండ్ల/చాగలమర్రి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన 'స్త్రీశక్తి' ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకానికి రోజు రోజుకూ ఆదరణ పెరుగుతోంది. ఉచిత టికెట్‌తో ప్రయాణం చేసే మహిళల సంఖ్య సోమ,మంగళవారాల్లో భారీగా పెరిగింది. కొలిగుండ్ల, చాగలమర్రి మండలాల నుంచి తాడిపత్రి, బనగానపల్లె, నంద్యాల, జమ్మలమడుగు, కడప, బద్వేల్, కర్నూలు, అనంతపురం వెళ్లే ఏబస్సు చూసినా ప్రయాణికుల రద్దీ కనిపిస్తోంది. బస్సుల్లో సీట్ల కోసం పలువురు గత ఏడాది కంటే ఈ ఏడాది 75 శాతం ఓఆర్ పెరిగింది.

యాగంటీశ్వరుడికి కంఠాభరణం విరాళం

బనగానపల్లె, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని యాగంటి ఉమామహేశ్వరస్వామికి కంఠాభరణాన్ని మంగళవారం విరాళం అందించారు. అనంతరపురం జిల్లా పెద్ద వడగూరు మండలం భీమునిపల్లె గ్రామానికి చెందిన వీరారెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. రూ. 60వేల విలువ చేసే 360 గ్రాములతో తయారు చేసిన వెండి కంఠాభరణాన్ని అసిస్టెంట్ కమిషనర్ పాండు రంగారెడ్డికి అందించారు. దాతకు తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో మౌళీశ్వరరెడ్డి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నందవరం ఆలయాభివృద్ధికి విరాళం

బనగానపల్లె, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి) : నందవరం చౌడేశ్వరీమాత ఆలయాభివృద్ధికి కర్నూలు జిల్లా అశోక్‌నగర్‌కు చెందిన యెరిగిరి రామకృష్ణ, నిర్మల దంపతులు రూ.25వేలు విరాళం ఇచ్చారు. మంగళవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ పీవీ.కుమార్‌రెడ్డి విరాళం అందించారు. కార్యక్రమంలో పూజారులు, సిబ్బంది, పీవీ.నాగార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థి ఔదార్యం

ఉయ్యాలవాడ, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థి సుబ్బరాయుడు ప్లేట్లు, గ్లాసులు మంగళవారం అందజేశారు. పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు ఇవ్వడంపై హెచ్‌ఎం విజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఉయ్యాలవాడలోని 4వ అంగన్‌వాడీ కేంద్రానికి ఓ టేబుల్ అందజేశారు.

స్నేహితుడికి ఆర్థిక సాయం

ప్యాపిలి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితుడికి 1982-83 పది బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు రూ.20వేలు ఆర్థిక సాయం అందజేశారు. మంగళవారం ప్యాపిలిలోని బాధితుడు రాజశేఖర్ నివాసానికి వెళ్లి ఆ బ్యాచ్‌కు చెందిన చంద్రమోహన్ ఆర్థిక సాయం అందజేశారు. గతంలో కూడా అండగా నిలిచినట్లు తెలిపారు. తమ స్నేహితుడు త్వరగా కోలుకోవడానికి తమ వంతు సాయం చేస్తున్నామన్నారు.

యర్ర గుంట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో..

శిరివెళ్ల: మండలంలోని యర్ర గుంట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో 1993-94 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తమ ఔదార్యం చాటుకున్నారు. తమతో పాటు చదువు కున్న స్నేహితురాలు రేవతి కష్టాల్లో ఉన్నట్లు గుర్తించి మంగళవారం రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మురళీ, స త్తారు రామిరెడ్డి, సురేష్, రసూల్, ఇమామ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నానో యూరియా వాడాలి

ఉయ్యాలవాడ, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ప్రతి రైతు యూరియాకు బదులుగా నానో యూరియా వాడాలని ఏవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం నర్శిపల్లె గ్రామంలో డ్రోన్ ద్వారా నానో యూరియాను స్ప్రే చేయించారు. కార్యక్రమంలో ఏఈవో సునీత, రైతులు ఉన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

చాగలమర్రి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మొక్కజొన్న పంటకు అధిక నష్టం కలిగిస్తున్న కత్తెర పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏవో రంగనేతాజీ సూచించారు. మండలంలోని పెద్దవంగలి, చిన్నవంగలి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈవోలు ఫరూక్, శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

జీవన ఎరువులు పంటలకు బలం

అవుకు, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : జీవన ఎరువులతో పంటలకు బలం చేకూరుతుందని వ్యవసాయాధికారి కలిమున్నిసా అన్నారు. మంగళవారం పట్టణంలోని రైతుసేవా కేంద్రంలో రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. జీవన ఎరువులు, పచ్చిరొట్ట ఎరువుల పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రాజేష్, స్వామినాథన్, రైతులు పాల్గొన్నారు.

వాటర్ క్యాన్ల వితరణ

చాగలమర్రి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): చాగలమర్రి గ్రామంలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తాగునీటి కోసం పది వాటర్ క్యాన్లను మంగళవారం ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శివశంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు మహబూబ్‌బాష, కార్యదర్శి ఉస్మాన్ ఆధ్వర్యంలో వితరణ చేశారు. పాఠశాల హెచ్‌ఎం జీవయ్య, ఇన్‌చార్జి హెచ్‌ఎం కృష్ణశాస్త్రీ ఎస్టీయూ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు సురేషప్ప, శ్రీనాథ్‌రెడ్డి, విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, నిరంజన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలి

చాగలమర్రి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలని ఎంఈవో అనూరాధ సూచించారు. మంగళవారం మండలంలోని గొడిగనూరు ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. సంబంధిత రికార్డులను, విద్యార్థుల సామర్థ్యాలను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాసులు, సీఆర్పీ ఖాసీం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో చిరస్మరణీయులు వైఎస్సార్


నివాళులర్పిస్తున్న జడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నాయకులు

కొలిమిగుండ్ల/డోన్‌రూరల్/ప్యాపిలి/బేతంచెర్ల, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచారని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. మంగళవారం కొలిమిగుండ్ల వైసీపీ కార్యాలయంలో మహానేత వైఎస్సార్, మాజీ ఎమ్మెల్యే ఎర్రబోతుల వెంకటరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. అలాగే డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు, చిత్రపటాలకు స్థానిక నాయకులు నివాళి అర్పించారు. కార్యక్రమాల్లో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కారుణ్య ఉత్సవ కమిటీ సభ్యులు

డోన్ టౌన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్‌రెడ్డిని కొత్త ఇందిరానగర్‌కు చెందిన కారుణ్య వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించారు. అదేవిధంగా ఆర్డీవో కేపీ నరసింహులు, తహసీల్దార్ రవికుమార్‌లను కూడా కలిశారు. తమ ఆహ్వానాన్ని మన్నించి వినాయక ఉత్సవాల్లో పాల్గొనందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు మురళి, సురేష్ యాదవ్, మల్లికార్జున, ధర్మవరం లక్ష్మన్న, శేఖర్‌గౌడు, కృష్ణమూర్తిగౌడు, మనీష్, నబీ రసూల్, శంకర్‌గౌడు పాల్గొన్నారు.